ANDHRA BHOOMI Phone: Editorial — 74003 Office — 72243
SECUNDERABAD ANDHRA PRADESH

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం ** Regd. A-309

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111334

ఆంధ్రభూమి చందా రేట్లు

	సంవత్సరానికి రూ.	రోజుకు రూ.	నెలకు రూ.
పట్టణాల్లోనూ	30.00	30.00	38.00
అర్ధ సంవత్సరానికి	15.30	16.00	20.00
మూడు నెలలకు	7.65	8.50	10.50
ఒక నెలకు	2.55	—	—

హైరిలీన్ చీరలు, జాకెట్ గుడ్డలు, మగవిళ్లకు, ఆడపిల్లల దుస్తులు, బోర్డరీ, డ్రాపరీ మొదలైనవి ఆధునిక ఫ్యాషన్లలో వచ్చాయి.

Mandal

బంజారహిల్స్‌లోని అత్యంత ఆధునాతనమైన షోరూము బృందావన్ ఎదుట, స్టేషన్ రోడ్, హైదరాబాద్

సంపుటి 6 : సంచిక 79 ★ సికిందరాబాద్ 20-12-1965 సోమవారం ★ 4 పేజీలు : 7 పైసలు

తాష్కెంట్ చర్చలకు ముందే నిర్బంధ ఒడంబడికకు అయూబ్ ఖాన్ అంగీకరించాలని ప్రధాని సూచన

డెమ్‌షెడ్‌పూర్, డిసెంబర్ 19 (యు.ఎన్.ఐ.)

భారత, పాకిస్తాన్ మధ్యకల సంబంధాలు మెరుగుపరచడానికి చర్చలు జరిపే ముందు నిర్బంధ ఒడంబడిక కుదుర్చుకోవడానికి పాకిస్తాన్ అంగీకరించాలని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు ఇక్కడ సూచించారు.

తాష్కెంట్‌లో అయూబ్ ఖాన్‌తో సమావేశం కావడానికి సిద్ధంగాఉన్నాను అయితే నిర్బంధ ఒడంబడిక కుదుర్చుకోవాలని మనం చేసిన ప్రతిపాదనకు పాకిస్తాన్ ఎందుకు అంగీకరించకూడదని ఆయన అన్నారు.

పోరాటవిరమణను పాకిస్తాన్ ఉల్లంఘిస్తూనే ఉంటే తాష్కెంట్ చర్చల వల్ల సత్ఫలితాలు ఒనకూడతాయని ఎలా ఆశించగలమని ఆయన అన్నారు.

మనదేశంలో అంతర్భాగమైన కాశ్మీర్‌పై తాష్కెంట్‌లో చర్చలు జరపేది లేదని ఆయన పునరుద్ఘాటించారు

ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి ప్రజలు సిద్ధంగాఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

దురాక్రమణ ప్రతిఘటన

రాంచి: సంఘర్షణకుతలపడడంమనకు ఇష్టం కానప్పటికీ పొరుగు దేశాలు మనపైపైనిక చర్యకు తలపడితే జలప్రయోగం తోటే సమాధానం చెపుతామని అంతకుముందు రాంచి సభలో ప్రసంగిస్తూ ప్రధాని హెచ్చరించారు.

చైనా, పాకిస్తాన్‌లు ఇండియాను తమ ఉమ్మడి శత్రువుగా భావించి, మన అభివృద్ధికి ఆటంకం కల్పిస్తున్నాయి. ఆరెండు దేశాలూ కలసి మనపై దాడి చేసినా మరి వరకు పోరాడి తిరుగుతామన ప్రధాని ప్రకటించారు.

దురాక్రమణ జరిపే ఉద్దేశం మనకు ఏనాడూ లేదు. పాకిస్తాన్ మాత్రం కాశ్మీర్‌ను కబళించడానికి యత్నించిన దని ఆయన అన్నారు.

ఆచార్య భావేతో ప్రధాని చర్చలు

జంషెడ్‌పూర్, డిసెంబర్ 19 పి.టి.ఐ

ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఆచార్య వినోబాభావేతో నేడు చర్చలు జరిపారు.

నిన్న అస్వస్థులైన ఆచార్య భావే జాంషెడ్ నుండి ఈ ఉదయం ఇక్కడికి వచ్చినప్పుడు చాలా ఉత్సాహంగా కనిపించారు.

ఆచార్యభావేతో తనచర్చలు ప్రోత్సాహకరంగా సాగినాయని ప్రధాని శాస్త్రి ఇక్కడ చెప్పారు.

ఆచార్యభావేతో రెండున్నర గంటల పాటు చర్చలు జరిపిన అనంతరం శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పత్రికా విలేకరులతో ముచ్చటించారు.

జాతీయ, అంతర్జాతీయ సమస్యలు ఆవేశం కాముచర్చించామని శ్రీ శాస్త్రి చెప్పారు. పాకిస్తాన్‌తో తగాదా విషయమై సుదీర్ఘంగా చర్చ జరిగింది. తాష్కెంట్ సమావేశంపై కూడా చర్చించామనిఆయన తెలియజేశారు

ఆహార సమస్య తదితర విషయాలపై జరిగిన చర్చలలోవినోబా కొన్ని సూచనలు చేశారని. ఈ సూచనలను ప్రభుత్వం పరిశీలించి వచ్చునని ఆయన చెప్పారు.

అంతకు పూర్వం శ్రీ శాస్త్రి అఖిల భారత ఖాదీ కార్యకర్తల సభకు ప్రారంభోపన్యాసం చేశారు.

తిమ్మయ్య మృతదేహం నేడేబొంబాయి కొనిరాక

తిరుట్, డిసెంబర్ 19 (రాయిటర్)

నికోసియా అనుపత్రిలో నిన్న కన్నుమూసిన జనరల్ కె. యస్. తిమ్మయ్య భౌతికకాయాన్ని నేడు ఇక్కడ తీసుకు వచ్చారు. ఇక్కడినుండి రేపు ఉదయం ఆయన భౌతికకాయాన్ని బొంబాయికి తీసుకు వెళ్తారు.

లోక్‌సభ సభ్యుడు మల్లయ్య మృతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (పిటిఐ, యు.ఎన్.ఐ)

మైసూర్ నుండి లోక్‌సభకు కాంగ్రెస్ సభ్యుడుగా ఎన్నికైన శ్రీయు శ్రీనివాసమల్లయ్య, నేటి తెల్లవారు ఝామున హృద్రోగంవల్ల ఇక్కడ మృతిచెందారు. ఆయన వయస్సు 64 సంవత్సరాలు.

శ్రీ మల్లయ్య బెంగుళూరుకు పయనమై పాలం విమానాశ్రయానికి వెడుతుండగా మార్గమధ్యంలో హఠాత్తుగా గుండెనొప్పివచ్చింది. వైద్య సహాయం చేయడానికి పూర్వమే ఆయన శాశ్వతంగా కనుమూశారు.

మల్లయ్య మరణవార్తను వినగానే కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్, సహకార శాఖ మంత్రి శ్రీ కె.రఘురామయ్య, పరిశ్రమల మంత్రి శ్రీ టి.ఎన్. సింగ్, శ్రీ మొరార్జీదేశాయి, మల్లయ్య నివాసగృహానికి వెళ్ళి అంతిమ జోహారులు అర్పించారు.

ఈ ఏడాది ఫిబ్రవరి తొలి ఛాన్స్ ద్వారా తెలుసుకోగానే ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి దిగ్భ్రాంతి చెందారు. "మల్లయ్య మృతి వ్యక్తిగతంగా తీరని నష్టే" మని శ్రీ శాస్త్రి మల్లయ్య కుటుంబ సభ్యులకు పంపిన సానుభూతి సందేశంలో చెప్పారు. ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి అలహాబాద్ పర్యటనకై సిద్ధమౌతున్న సమయంలో ఈ సమాచారం తెలిసింది.

మల్లయ్య అగ్రశ్రేణికి చెందిన ప్రజాసేవకుడు గత అర్ధ శతాబ్దకాలం ఆయన ప్రజాసేవలో గడిపారు. ఆయన మరణంవల్ల గాఢ విచారంలో మునిగిన ఆయన సతీమణికి వారి కుటుంబంలోని ఇతర సభ్యులకు "నా సానుభూతిని" అందజేస్తున్నానని పేర్కొంటూ శ్రీ శాస్త్రి సందేశం పంపారు.

శ్రీ మల్లయ్య 1903లోజన్మించారు ప్రముఖ కాంగ్రెస్‌వాది దేశస్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని ఆయన పెక్కు పర్యాయములు కారాగారవాస శిక్షను అనుభవించారు.

కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీలో ఆయన పెక్కు బాధ్యతాయుత పదవులను వహించారు. 1947-52 మధ్య కాలంలో కేంద్ర కాంగ్రెస్‌పార్టీ విప్‌గా ఆయన పనిచేశారు. 1951-54 సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగాను, లోక్‌సభ హౌస్ కమిటీ అధ్యక్షుడుగాను, ఆయన పని చేశారు. 1952-60 సంవత్సరాలలో లోక్‌సభలో డిప్యూటీ చీఫ్ విప్ పదవిని నిర్వహించారు. శ్రీ మల్లయ్య ప్రపంచ దేశాలన్నీ పర్యటించారు.

మల్లయ్య శౌకికకాయాన్ని నేటి మధ్యాహ్నం విమానంలో మంగుళూర్ తీసుకొని వెళ్ళారుఅంత్యక్రియలుఅక్కడ జరుగుతాయి.

రాజస్థాన్ ఉపమంత్రి భవానీశంకర్ మృతి

జయపూర్, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

రాజస్థాన్ నీటి పారుదల, విద్యుత్ శక్తి ఉపమంత్రి శ్రీ భవానీశంకర్ నేడ్వా నేటి సాయంకాలం ఇక్కడ మరణించారు. మూత్రకోశంలో బాధకు చికిత్సకై ఈయనను డిసెంబర్ 9వ తేదీన ఆస్పత్రిలో చేర్చారు.

గోవా వార్షికోత్సవం

పాంజిమ్, డిసెంబర్ 19

గోవా విమోచన వార్షికోత్సవాలు నేడు గోవా అంతటా జరిగాయి.

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ దయానంద్ బందోడ్కర్ ప్రసంగిస్తూ, జీవితాభివృద్ధికి కృషి, శాంతియుత విప్లవ పిలుపు ఇచ్చారు.

సి. వి. రామన్‌కు రుమేనియా సైన్స్ అకాడమీ సభ్యత్వం

హైదరాబాద్, డిసెంబర్ 19 (పిటిఐ)

ప్రముఖ భారతీయ శాస్త్రజ్ఞుడు డాక్టర్ సి. వి. రామన్ రుమేనియా సైన్స్ అకాడమీ సభ్యులుగా ఎన్నికయారు.

రేపు సాయంత్రం ఇక్కడి ఉస్మానియా యూనివర్శిటీ ఆవరణలో ఆరంభంకానున్న భారత సైనికఅకాడమీ 21వ వార్షిక సభలకు అధ్యక్షతవహించే నిమిత్తం డాక్టర్ రామన్ నేడు ఇక్కడకు వచ్చారు.

కొన్ని రంగులే కనిపించడం లేక మొత్తం ఒకే రంగులో కనిపించడంవంటి కంటి జబ్బులు వచ్చినవారిని పరీక్షించడానికితాను తయారుచేసిన సాధనాన్ని జర్నలిస్టులకు ఆయనచూపారు. రెండు అర్ధపు ముక్కలతో ఈ సాధనాన్ని ఆయన తయారు చేసారు.

నాగా నాయకులతో ఢిల్లీలోనే ప్రధాని శాస్త్రి చర్చలు

అజ్ఞాతోద్యమ ప్రతినిధులకు తెలివినట్టు చాలిహో ప్రకటన

గౌహతి, డిసెంబరు 19 (యు.ఎన్.ఐ)

నాగా అజ్ఞాతోద్యమ నాయకులు సూచించినట్టుగా ప్రధాని శాస్త్రితో వారు చర్చలు జరపడానికి కలకత్తాలో సమావేశం ఏర్పాటు చేయడం సాధ్యం కాదనీ, ఢిల్లీలోనే సమావేశం కావాలనీ వారికి తాను లేఖ వ్రాసినట్టు అస్సామ్ ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహో నేడు ఇక్కడ తెలిపారు.

నేటి సాయంత్రం ఢిల్లీ వెళ్ళే ముందు పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా తెలిపారు.

బ్రిటన్ ఇచ్చిన రుణం వాపసు చేయరాదని స్మిత్ నిర్ణయం

సాలిస్బరీ, డిసెంబర్ 19 (ఎ. పి)

లండన్‌లోఉన్న రొడీషియా ప్రభుత్వధనాన్ని బ్రిటన్ స్వాధీనపరచుకున్నందుకు ప్రతిగా బ్రిటన్‌కు బాకీఉన్న సొమ్మును, బ్రిటన్ పోయిఉన్న రుణాలనూ తాము ఎగవేస్తున్నట్టు రొడీషియా తిరుగుబాటు ప్రభుత్వ ప్రధాని ఇయాన్ స్మిత్ నిన్న రేడియోలో ప్రసంగిస్తూ చెప్పారు.

అల్జీరియా తెగతెంపులు

అల్జీర్స్: బ్రిటన్‌తో దౌత్యసంబంధాలు తెగతెంపులు చేసుకోవాలని అల్జీరియా నిన్న నిర్ణయించింది.

కామన్వెల్త్ సభ

కౌలాలంపూర్: రొడీషియా సమస్యపై చర్చ జరిపే నిమిత్తం ఏర్పాటయే కామన్‌వెల్త్ రాజ్యాల అత్యవసర సమావేశానికి హాజరవడానికి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడా, మలేషియా, ఆసియా, ఆఫ్రికా దేశాలు అంగీకరించినట్టు మలేసియా ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్ తెలిపారు.

ఈ సమావేశ స్థలాన్నీ, తేదీని ఇంకా నిర్ణయించలేదు.

యు. పి. కాంగ్రెస్ ఎన్నికలపై త్వరలో కామరాజ్ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (యు.ఎన్.ఐ)

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుకు ఎన్నికలు జరిపే విషయంపై ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ లలితసేన్‌తో చర్చలు జరిపే నిమిత్తం మంత్రివర్గ పక్షనాయకులూ, తిరుగుబాటు వర్గ నాయకులూ వచ్చేవారం ఇక్కడకు రావచ్చని తెలుస్తున్నది.

ప్రధాని శ్రీ శాస్త్రి బర్మానుండి వచ్చిన అవంతరమే ఈ ఎన్నికలపై నిర్ణయం గైకొనడం జరుగుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు తెలిపారు.

అన్ని రంగాలలోను స్వయం సమృద్ధి సాధనకు శాస్త్రీయ పరిశోధన

జాతీయ మండలి డైరెక్టర్ల సమావేశంలో చాగ్లా ఉద్బోధ

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (యు.ఎన్.ఐ)

విదేశ దురాక్రమణ, ఆహార కొరత విదేశ మారకద్రవ్యం అభావం ఈమూడు సమస్యలతో కూడుకొన్న సంక్షోభాన్ని ఎదుర్కొనడానికి విజ్ఞాన శాస్త్ర పరిశోధనను తీవ్రతరం చేయాలని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం.సి. చాగ్లా నేడిక్కడ విజ్ఞాన శాస్త్ర పారిశ్రామిక పరిశోధనా మండలి అధీనంలో ఏర్పాటైన జాతీయ పరిశోధనా సంస్థ డైరెక్టర్లకు విజ్ఞప్తి చేసారు.

జాతీయ పరిశోధనా మండలి డైరెక్టర్ల సమావేశాన్ని ఆయన నేడిక్కడ ప్రారంభించారు.

విజ్ఞాన శాస్త్ర పరిశోధనపై వ్యయాన్ని తగ్గించడం జరుగదని శ్రీ చాగ్లా పరిశోధనా మండలి డైరెక్టర్లకు హామీనిచ్చారు.

గొప్ప పరిశోధనలన్నీ ప్రజా జీవితానికి ప్రమాదం చేకూరిన యుద్ధ కాలంలోనే జరిగాయని ఆయన గుర్తు చేసారు.

పాకిస్తాన్ ప్రతిరోజు పోరాట విరమణను ఉల్లంఘిస్తున్నది. కాబట్టి దేశంలోని ప్రతి పరిశోధనా కేంద్రం రక్షణ పరిశోధన పథకాలకు ప్రాధాన్యమివ్వాలని ఆయన సూచించారు.

ఆహారంకోసం మనం ఇతరులమీద ఆధారపడుతూ ఉండటం సిగ్గుచేటు ఈ పరిస్థితి నిరంతరం కొనసాగేట్టుగా తయారైనది. ఆహారాన్ని ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకునే ఏ దేశమైనా స్వతంత్రంగా మనజాలదు అని శ్రీ చాగ్లా హెచ్చరించారు.

ఆహారోత్పత్తిని పెంచడం, ఆహారం వృథాకాకుండా చూడటం ఎలాగో శాస్త్రవేత్తలు మార్గాలు కనుగొనాలి అని ఆయన ఉద్బోధించారు.

విదేశీ మారక ద్రవ్యం తెచ్చిపెట్టిన క్లిష్టతను గురించి ప్రస్తావిస్తూ దేశం స్వయం నిర్భరత్వం విలువనుగ్రహించాలని శ్రీ చాగ్లా అన్నారు. దేశంలో సాంకేతిక విజ్ఞానాన్ని అభివృద్ధిపరచడం ద్వారా ఈ పరాధీనతకు స్వస్తి చెప్పాలని శ్రీ చాగ్లా సూచించారు.

మనదేశంలో పరిశోధన ప్రణాళికా బద్ధంగానే కొనసాగుతున్నది కాని వృత్తి పాత్రికేయుడు పూర్తిచేయడానికి నిర్ణీత గడువు ఉండాలని అప్పుడే ప్రతిప్రాజెక్టు ఆర్థిక అవసరాలను సరిగా అంచనావేయడం సాధ్యపడుతుందని ఆయన అన్నారు

ప్రతి పరిశోధనా కేంద్రంఒకేరకమైన పరిశోధన సాగిస్తూ ఉండటం కాకుండా విజ్ఞానం పరికరాలు పరస్పరం తెలియపరచుకొంటూసమన్వయాత్మకంగా బహుముఖంగా పరిశోధనసాగించవలసిన అవసరమెంతైనా ఉందని ఆయన అన్నారు.

యూనివర్శిటీలు, పరిశోధనాగారాలకు సమన్వయం అవసరాన్ని కూడా ఆయన నొక్కి చెప్పారు. విజ్ఞాన పరిశోధనా పథకాలలో విద్యార్థులకు అవకాశం కలుగ జేయడంతో వారిలో ఈ వాడు వ్యాపించిన వైరాగ్యం సమసిపోగలదని, యంత్ర పరికరాల పరిశోధన సాగిస్తున్న లెబొరేటరీలకు ఉమ్మడి నిధులు ఉండాలని కూడా శ్రీ చాగ్లా చెప్పారు.

మన శాస్త్రవేత్తలను ఇతర దేశాలకు పంపుతూ ఉండటం, ఇతర దేశాల వారిని ఆహ్వానిస్తూ ఉండటంతో పాటు దేశంలో శాస్త్ర వేత్తలు ఒకచోట నుండి మరొకచోటికి మారుతూ సమష్టిగా పరిశోధనకు దోహదం చేకూర్చుతూ ఉండటం కూడా అవసరమని ఆయన అన్నారు.

పరిశ్రమలు, పరిశోధనా సంస్థల మధ్య సమన్వయం ఈనాడు అంతగా కానరావడంలేదు. దానిని అభివృద్ధి పరచడం అవసరం. చేసిన వ్యయానికి ఫలితమేమైనా కలిగిందా లేదా అని చూసుకోవడం సహజం. అధిక నిధులు కోరుతున్నప్పుడు పరిశోధనద్వారా దేశానికి మిగుల్చుతున్న విదేశీ మారక ద్రవ్యమెంతో చూపాలని ఆయన జాతీయ పరిశోధనా మండలి డైరెక్టర్లకు సూచించారు.

మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ హుసేన్ మాట్లాడుతూ మండలికి చేసిన కేటాయింపులలో కోతను పునరుద్ధరించాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించడం పట్ల హర్షం తెలిపారు. రెండేళ్ళ కాలంలో ప్రతి లెబొరేటరీ స్పష్టమైన లక్ష్యాలను నిర్ణయించుకొని రిశోధన సాగించే స్థితి రాగలదని ఆయన అన్నారు.

నేడే ప్రధాని శాస్త్రి రంగూన్ ప్రయాణం

రంగూన్, డిసెంబర్ 19 (రాయిటర్)

ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మూడు రోజుల బర్మా పర్యటన రేపిక్కడ ప్రారంభమవుతుంది. బర్మాబిప్లవ మండలి అధ్యక్షుడు నెవిన్‌తో ఆయన మూడు సార్లు సమావేశ మవుతారని అభిజ్ఞవర్గాల ద్వారా నేడిక్కడ తెలియవచ్చింది.

ఉభయదేశాలకు సంబంధించినసమస్యలను చర్చించడానికి శ్రీ శాస్త్రి సమయాన్ని వృథా చేయరని భారతీయ వర్గాలవారంటున్నారు.

జనరల్ నెవిన్‌తో చర్చలు జరపడానికి గత ఫిబ్రవరిమాసంలో ఢిల్లీలో జరిగిన చర్చలను కొనసాగించడానికి శ్రీ శాస్త్రి ఎదురుచూస్తున్నారనీ ఈవర్గాలు తెలియ జేశాయి.

జనరల్ నెవిన్‌తో వ్యక్తిగత సంబంధాలను, మైత్రిని దృఢతరం చేసుకోవాలని ప్రధాని శాస్త్రి అభిలషిస్తున్నారని ఈ వర్గాలు చెప్పాయి.

ప్రధాని శాస్త్రి వెంట వెళ్ళుతున్న 20 మంది సభ్యుల ప్రతినిధి వర్గంలో విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ కూడా ఉంటారు.

శ్రీ శాస్త్రి గురువారం ఉదయాన్నే ఢిల్లీకి బయలు దేరుతారు.

ప్రధాని ఆశాభావం

జంషెడ్‌పూర్, డిసెంబర్ 19 పి.టి.ఐ.

రేపు ప్రారంభంకామన్న తన రంగూన్ ప్రయాణం భారత, బర్మాదేశాలను మరింత సన్నిహితం చేయగలదని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ ఆశాభావం ప్రకటించారు.

"బర్మాకు నేను మొదటిసారిగావెడుతున్నాను. ప్రెసిడెంట్ నెవిన్‌నుఆయన సహచరులనూ కలుసుకోవడానికి నేను ఎదురుచూస్తున్నాను"అనిఆయనవిలేకరులకు చెప్పారు.

బర్మాతో మనకు మంచి సంబంధాలున్నాయి. మన భౌగోళికదేశాల సాధ్యమైనంతవరకు మైత్రిని పెంపొందించుకోవాలని మన అభిలషిస్తున్నాను. సహృద్భావ పర్యటన మన దేశంలోని ప్రత్యేక పరిస్థితులమూలంగా ఆలస్యంగా జరుగుతోంది. ఈ పర్యటనవల్ల, మా చర్చలవల్ల మన రెండు దేశాలు మరింత సన్నిహిత మవుతాయని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను. అన్నారు శాస్త్రి.

శ్రీ శాస్త్రి రేపు కలకత్తా మీదుగా రంగూన్ వెళ్ళుతారు.

వచ్చే నెల 4వ తేదీన పార్టీ విప్పుల సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (పి. టి. ఐ)

వచ్చే నెల 4వ తేదీ నుండి మూడు రోజులపాటు ఇక్కడ జరగనున్న పార్టీ విప్పుల సమావేశంలో పార్లమెంటు కానున సభ్యుల ప్రవర్తనా నియమావళి గురించి కూడా చర్చ జరుగుతుంది.

కాశ్మీర్‌పై ఒప్పందం కుదిరితేనే నిర్బంధ ఒడంబడిక సాధ్యమట

అయూబ్ ఖాన్ పాతపాట

కరాచీ, డిసెంబర్ 19 (ఎ. పి)

ఇండియా గనుక దాడిచేస్తే పాకిస్తాన్‌కు సైనికంగానేగాక సర్వవిధాలా సహాయం చేయగలమని అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ తనకు హామీ నిచ్చినట్టు అయూబ్ ఖాన్ నేడిక్కడ ప్రకటించారు.

పాకిస్తాన్‌కు అమెరికా నుండి ఎట్టి సహాయం గురించికానీ, ఇండియాకు అమెరికా సైనికసహాయం గురించికానీ, తాను ప్రెసిడెంట్ జాన్సన్‌తో అసలు చర్చించలేదని ఆయన అన్నారు.

ఇండియా దురాక్రమణను ఎదుర్కోవడానికి ఒకరి పై ఆధారపడకుండా తాము స్వశక్తిపైనే ఆధారపడదలచినట్టు ఆయన ప్రకటించారు.

ఈసారి మళ్ళీ ఘర్షణ జరిగితే రాగల వినాశకర పరిణామాలను భారత-పాకిస్తాన్లు భరించవలాలనని పాక్ ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ అన్నట్టు రాయిటర్ వార్తా సంస్థ తెలుపుతున్నది.

అమెరికా, బ్రిటన్ పత్రిమ జర్మనీ వాయకులతో సమాలోచనలు జరిపి అక్కడికి చేరుతున్న వెస్టుపెంటేపత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ [illegible] ఒడంబడికలో [illegible] జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు.

"జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంపై ఇండియా పాకిస్తాన్‌తో పరిష్కారం కుదుర్చుకుంటేనే తప్ప నిర్బంధ ఒడంబడిక చేసుకోవడానికి సిద్ధంగా లేనట్లు" అయూబ్ ఖాన్ చెప్పాడు.

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంపై పరిష్కారం కుదిరిందంటే భారత-పాకిస్తాన్ సంబంధాలు మార్గంలో పడతాయని, మా విశ్వాసం అని ఆయన అన్నారు.

ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తికి నగరంలో ఫ్యాక్టరీ

మిగ్ విమానాల ప్రాజెక్టు సమూనాలో మార్పులు

న్యూఢిల్లీ, డిసెంబరు 19 (యుఎన్ఐ)

ఇతర పైనికావసరాలకు ఉపయోగపడే ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా తయారుచేసే రీతిలో హైదరాబాద్ వద్ద మిగ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

మిగ్ విమానాలకు అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాలను ఉత్పత్తి చేయడానికే హైదరాబాద్‌లో ఫ్యాక్టరీ నెలకొల్పాలని ముందు సంకల్పించారు. [illegible] ఒడంబడికలో [illegible] పరికరాలను కూడా ఉత్పత్తి చేయాలని సంకల్పించారు.

దీనికి అనుగుణంగాపథకాన్నిరూపొందిస్తున్నారు. అనియాలో కల్లా ఇదే పెద్ద ఎలక్ట్రానిక్ ఫ్యాక్టరీ అవుతుంది.

సమీపభవిష్యత్తులో బెంగుళూరులో కూడా ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీని కూడా విస్తృత పరుస్తున్నారు.

రాజస్థాన్ ఉపమంత్రి భవానీశంకర్ మృతి

జయపూర్, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

రాజస్థాన్ నీటి పారుదల, విద్యుత్ శక్తి ఉపమంత్రి శ్రీ భవానీశంకర్ నేడ్వా నేటి సాయంకాలం ఇక్కడ మరణించారు. మూత్రకోశంలో బాధకు చికిత్సకై ఈయనను డిసెంబర్ 9వ తేదీన ఆస్పత్రిలో చేర్చారు.

గోవా వార్షికోత్సవం

పాంజిమ్, డిసెంబర్ 19

గోవా విమోచన వార్షికోత్సవాలు నేడు గోవా అంతటా జరిగాయి.

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ దయానంద్ బందోడ్కర్ ప్రసంగిస్తూ, జీవితాభివృద్ధికి కృషి, శాంతియుత విప్లవ పిలుపు ఇచ్చారు.

ధాన్యాల సరఫరాపై చర్చలకై సుబ్రహ్మణ్యం అమెరికా చేరిక

న్యూయార్క్, డిసెంబర్ 19 (ఎ.పి)

అమెరికా నుండి ఆహార ధాన్యాల దిగుమతి గురించి దీర్ఘకాలిక ఒప్పందం గురించి చర్చలు జరపడానికై కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు ఇక్కడికి వచ్చారు.

అనావృష్టిప్రాంతాలలో సహాయక చర్యలకై కేంద్రానికి అభ్యర్థన

విత్తనాలు, రుణ సహాయం కోరినట్టు రెవెన్యూ మంత్రి వెల్లడి

రాజమండ్రి, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

అనావృష్టివల్ల ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనడానికి రాష్ట్రప్రభుత్వంకేంద్రం నుండి రెండుకోట్ల రూపాయల విలువ కల విత్తనాలు, రిజర్వు బ్యాంకు నుండి 6 కోట్ల రుణసహాయం సంపాదించడానికి ప్రయత్నిస్తున్నది.

రెవెన్యూ మంత్రి శ్రీ మాకల రామసంజీవరెడ్డి నిన్న రాజానగరంలో బహిరంగ సభలో మాట్లాడుతూ పై విషయంచెల్లడిచేసారు. ప్రభుత్వం ఇదివరకే ప్రత్యేక రెమిషన్ నిబంధనలను రూపొందించినది. సమతమ ప్రాంతాలలో రెమిషన్ కేసులకు సంబంధించిన కేసులను పరిశీలించడానికి కలెక్టర్లకు ఆదేశాలు జారీచేయడం కూడా జరిగింది అని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

ఆంధ్ర ప్రాంతంలో సరిపుష్కలంగా పండే జిల్లాలలో ఈ యేడు పైరులు అనావృష్టి వల్ల దెబ్బ తినడం దురదృష్టకరం అని ఆయన అన్నారు. అయితే ప్రజలను ఊరక భీతావహులు చేయడం వల్ల ప్రయోజనం లేదని, కొన్ని ప్రాంతాలలో ప్రజల కాదిలు తగ్గించడానికి చర్యలు పైకొనడం జరిగినదని నిజాయితీతో వాటిని అమలు సరళనంలని ఉందని ఆయన అన్నారు. పంచాయతీ సమితులు సంబంధిత అధికారులకు ఈ విషయంలో సంపూర్ణంగా తోడ్పడాలని జరుగున విజ్ఞప్తి చేసారు.

కూలీలకు చౌక ధరలకు ఆహార ధాన్యాల సరఫరా

ఆదే సభలో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి నూట్లాడుతూ వ్యవసాయం కూలీలకు తక్కువ ధరలకు ఆహారధాన్యాల అమ్మకానికి ప్రభుత్వం సబ్సిడీ సౌకర్యం కల్పించగలదని ప్రకటించారు.

నిజంగా అనావృష్టికి గురైన అన్ని ప్రాంతాలలోను రెమిషన్ సౌకర్యం కల్పించడం జరుగగలదని కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు.

చిత్తూరుజిల్లాలో 10 కోట్ల రూపాయలు విలువచేసే వేరుసెనగ పంట ధ్వంసమైపోయిందని అక్కడి రైతులు తనకు చెప్పినట్టు ముఖ్యమంత్రి తెలిపారు.

తూర్పు గోదావరిజిల్లాలో పర్యటన జరుపుతున్న ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రికి సభలో రైతాంగం తరఫున విజ్ఞాపనపత్రం సమర్పించారు.

టిబెట్‌లో 8 నెలల్లో 15 తిరుగుబాట్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (ఎ.ఎఫ్.పి.)

టిబెట్‌లో గత ఫిబ్రవరి, అక్టోబరు మాసాలమధ్య 15 సార్లు పెద్ద యెత్తున తిరుగుబాట్లు జరిగాయనీ, టిబెటన్ చైనా కమ్యూనిస్టు సైనికులకూ, కట్టడాలకూ తీవ్ర నష్టాలు కలిగాయనీ కొమింటాంగ్ చైనా ముంగోలియా, టిబెట్ వ్యవహారాల కమిషన్ అధ్యక్షుడు జనరల్ క్వోచి యియాపి చెప్పారు.

SALE OF THE YEAR

సీజన్స్ అమ్మకాలు

5000 కొత్త నమూనాలు వున్నాయి

100% పెరిలీన్ షర్టు ఇప్పుడు ; రు. 45
100% పెరిలీన్ బుషిషర్టులు ఇప్పుడు ; రు. 29-95
100% పెరిలీన్ సూటింగులు ఇప్పుడు ; రు. 29-95 మీటర్
పురుషుల కాటన్ బుషిషర్టులు ఇప్పుడు ; రు. 9-50
పిల్లల ఫ్యాన్సీ బుషిషర్టులు ఇప్పుడు ; రు. 5-25

ELSONS

[illegible] 78073
హెడ్ ఆఫీస్, మౌంట్ రోడ్, మద్రాసు-2

రష్యాలో ధరల నిర్ణాయక పద్ధతి

ప్రతి గృహిణీ, ప్రతి దినమూ ఎదురయ్యే సమస్య చిల్లర ధరలు. వాటిమీదనే మన జీవన ప్రమాణాలు ఆధారపడి వున్నాయి. అందుచేతనే సోవియట్ ప్రభుత్వం వాటిని నిర్ణయించడంపట్ల అమితమైన శ్రద్ధ వహిస్తోంది.

ఆ ప్రకారం సోవియట్ యూనియన్‌లో ఎలా జరుగుతోంది?

ప్రతి సరకుయొక్క ధర దాని ఉత్పత్తి చేయడానికయే ఖర్చుమీద ఆధారపడి వుంటుంది. వాటికి పదో ఒక ధర నిర్ణయించబడకపోతే పరిశ్రమలు పనిచేయజాలవు. ఉత్పత్తికయ్యే ఖర్చుమీద కొంత లాభం వేసుకోబడుతుంది. సోవియట్ యూనియన్‌లో ఆ లాభం 8-9 శాతంవరకు ఎక్కువ వుండదు. పెట్టుబడిదారీ దేశాలలో లాభం ఎంత శాతం వుండాలి అనేది ఆ పరిశ్రమకు పెట్టిన పెట్టుబడి మీద శాతాన్నిబట్టి, ఉత్పత్తి ఖర్చులనుబట్టి నిర్ణయించబడుతుంది. పశ్చిమ దేశాల్లో ఉపయోగించే యీ పద్ధతిప్రకారం చూస్తే సోవియట్ దేశంలో లాభాలు 2-3 శాతం కంటె ఎక్కువ వుండవు.

చిల్లర ధరలను నిర్ణయించడంలో ఉత్పత్తి ఖర్చులకు కొద్దిలాభం కలుపుకొడమనే సామాన్య సూత్రమేగాక, ఒక్కొక్కవస్తువునే విడివిడిగా తీసుకుంటే దాని ధరను పెంచేవి, తగ్గించేవి అనేక అంశాలు, పరిస్థితులూవుంటాయి. గిరాకీకి, సప్లయికి సమన్వయం

ముట్టమొదట గిరాకీకి, సప్లయికి మధ్యనున్న సమన్వయాన్నిబట్టి ఇది నిర్ణయించబడుతుంది. సోవియట్ దేశంలో పాతికేళ్ళ క్రితం ఎక్కువ గిరాకీవుండేది. ఆ పరిస్థితి ఇప్పుడు మారిపోయింది. ప్రజల అవసరాలు త్వరితగతిని పెరుగుతూండడంవల్లకూడా గిరాకీకి తగినట్టుగా సరకుల సప్లయి చేయడమ ది పెద్దపని అయిపోతోంది. ఉదాహరణకు, గృహనిర్మాణం త్వరితగతిని విస్తృతమవుతూవుండటం మూలంగా ఏటా లక్షలాది ప్రజలు మంచిగృహప్రవేశాలు చేస్తున్నారు. అందుచేత ఫర్నిచరుకు, రేడియోలకూ, తివాచీలు మొదలైన వాటికి గిరాకీ ఎక్కువ అయిపోతోంది. (కొత్త ఇళ్ళలోకి వెళ్ళేవారు పాత ఫర్నిచరు ఉపయోగించడానికి ఇష్టపడరుకదా!) ఇప్పటివరకూ అ సరకులను తగినంత సంఖ్యలో తయారుచేయడానికి అవకాశం లేకపోయింది. అందుచేత ప్రభుత్వం వాటిలో దొంగవ్యాపారం సాగకుండా వుండేటందుకు వాటిధరలను వెంచవలసి వచ్చింది. కాని విషయంకూడా అంతే. మరోపైపున, ఫోటో కెమేరాలు, గడియారాలు, రేడియోసెట్లు ఎక్కువగా ఉత్పత్తి అవుతూన్నందువల్ల వాటి ధరలు చాలా తగ్గించబడ్డాయి.

రెండవది. సోవియట్ యూనియన్‌లో ఏ సరకు అవసరం ఎంత వున్నదీ అనేది ముఖ్యం, ఉదాహరణకు. పిల్లలకు అవసరమైనే సరకుల ధరలన్నీ చాలా తక్కువగా వుంటాయి. చాలా తరచుగా ఆ సరకుల మీద లాభాలు వేయకపోవడమేగాక ఒక్కొక్కప్పుడు అసలు వాటికయ్యే ఖర్చుకంటే తక్కువకే విక్రయించబడతాయి. ఎందుచేతనంటే పిల్లల కోసం దుస్తులను పాదరక్షలను ఇతర సరకులనుతయారుచేసే ఫ్యాక్టరీలకు ప్రభుత్వం సబ్సిడీలు ఇస్తుంది, అలాగే మందులు, పుస్తకాల ధరలు. ట్రాము, బస్సుఛార్జీలు, చాలా తక్కువగా వుంటాయి. అదేసమయంలో మద్యము, పొగాకు, సెంటు సరకులు మొదలైన వాటి ధరలు ఎక్కువగా వుంటాయి. వాటి ఉత్పత్తికయ్యేఖర్చు కంటె యీధరలు అధికంగా వుంటాయి. ఆ విధంగా సోవియట్ దేశంలో రెండు ఇతర బూట్లకయ్యేదబ్బుతో చాలా మంచి కెమేరాను కొనుక్కోవచ్చు. విదేశస్తులకిది ఆశ్చర్యంగా వుంటుంది. అదేవిధంగా మేలురకం మద్యపానీయాల ధరలు కూడా వారికి ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి.

ధరలుఎలానిర్ణయించబడతాయి?

సోవియట్ యూనియన్‌లో ధరలు ఎలా నిర్ణయించబడతాయి? ఎలా అమలు జరుపబడతాయి?

వేరువేరు సరకులకు వేరువేరు నియమాలున్నాయి.

దేశమంతా ఎక్కువవాడకంలోవుండే సరకుల ధరలను, సోవియట్ ప్రభుత్వ ప్లానింగు కమిటీతాలూకు ధరలనిర్ణయ సంఘం నిర్ణయిస్తుంది

వాటిని ఉత్పత్తిచేసేసంస్థలు, ఉత్పత్తికి ఎంతఖర్చు అవుతుందో, తమకు కావలసిన లాభం ఎంతో ఒక అంచనా తయారుచేసి ఆసంఘానికి సమర్పిస్తాయి. ఆ అంచనాలనే, ఆ సంఘం వివరంగా పరిశీలించి, అవసరమైతే మార్పులుచేసి, టోకు వ్యాపారసంస్థలు ఈ ఉత్పత్తి సంస్థలకు ఏధర యిచ్చి సరకులను కొనుక్కోవాలో నిర్ణయిస్తుంది. ఈ టోకు వ్యాపార సంస్థలు దానికింద కొంతలాభం వేసుకొని చిల్లరధరను నిర్ణయిస్తాయి. ఆ విధంగా వాటికి వచ్చేలాభం వ్యాపారపన్ను పేరిట ప్రభుత్వ బడ్జెటులోకి పోతుంది.

పిల్లలకు కావలసిన సరకులవిషయం అలాకాదు. ఉదాహరణకు ఒక చెప్పుల జతకు ఉత్పత్తి ఖర్చు 4 రూబుల్సు అయితే, మార్కెట్టులో అది మూడు రూబుల్సుకే విక్రయించబడుతుంది ప్రభుత్వం ఆ సంస్థకు ఇచ్చే సబ్సిడీలో ఆ నష్టం భర్తీ చేసుకోవాలి.

తక్కువ మార్కెట్ గల సరకులధరలకు ఆయా రిపబ్లిక్‌ల ప్లానింగు కమిటీల తాలూకు ధరల నిర్ణయ సంఘాలే నిర్ణయిస్తాయి.

స్థానికంగా ఎక్కువ గిరాకీవుండే వంటసామాగ్రి, గృహోపకరణాలు, గృహనిర్మాణ పరికరాలు మొదలైన వాటి ధరలు స్థానిక సోవియట్ల చేతనే నిర్ణయించబడతాయి. నిర్ణయించబడిన ధరలు ఖచ్చితంగాఅమలు జరుపబడేటట్లు ప్రత్యేక వ్యాపార తనిఖీ సంఘాలు చూస్తాయి. సోవియట్ యూనియన్‌లో నిర్ణయించిన ధరలను అమలు జరపకపోవడమనేది పెద్ద నేరంగా పరిగణించబడుతుంది. దానికి కఠినశిక్ష విధించబడుతుంది.

వ్యత్యాసం

ఇంతవరకు చెప్పినదంతా ప్రభుత్వ సంస్థలూ సహకార సంస్థలూ ఉత్పత్తి చేసే సరకుల విషయమే. చిల్లర ధరలను నిర్ణయించవలసిన సరకులు ఇంకా వున్నాయి. అవి వ్యవసాయ సరకులు ఇండ్లలో తయారు చేయబడే సరకులు. ఇవి స్థానిక మార్కెట్లలో విక్రయించబడాయి. వాటి ధరలను ప్రభుత్వం రెగ్యులేటు చేయదు. అంతేగాక స్థానిక అధికారులను కూడా వాటి ధరలను నిర్ణయించడంలో జోక్యం కలిగించుకోవద్దని నిషేధించింది. ఎందుచేతనంటే, అధికారి చర్యలు తీసుకోవడం మూలంగా మార్కెట్టుకు ఆ సరకులు రావడం తగ్గిపోతుంది. ఇది అనుభవంలో తెల్సుకున్న సంగతి

స్థానికమార్కెట్లలో వ్యవసాయ సరకుల, ఇతరగృహ పరిశ్రమల్లో తయారైన సరకులధరలు వాటిగిరాకీని బట్టి సప్లయినిబట్టి నిర్ణయింపబడతాయి. అయినప్పటికీ ఆ ధరలవిషయం ప్రభుత్వం పట్టించుకోకుండా వుండదు. ప్రభుత్వ దుకాణాలద్వారా వాటిని అమ్మిపెట్టడం మూలంగా ఆధరలను స్థిరంగా వుంచడానికి, ఒక్కొక్కప్పుడు తగ్గించడానికి తోడ్పడుతుంది.

సాధారణంగా యీధరలకూ, ప్రభుత్వం నిర్ణయించే ధరలకు ఎక్కువతేడా వుండదు.

ధరల తగ్గుదల

అయితే సోవియట్ యూనియన్‌లో ధరల నిర్ణయంలోవున్న ప్రత్యేక లక్షణాలు ఏమిటి? ఇందులో రెండునియమాలున్నాయి.

మొదటిది. ధరల నిర్ణయమనేది ఒకప్లానుప్రకారం జరుగుతుంది. అది ఎలాగో పైన వివరించాము.

రెండవది, ఒక క్రమపద్ధతిలో ధరలను తగ్గించడమనేదే ప్రభుత్వఆశయం. అవసరం వచ్చినప్పుడల్లా అదిఅమలు జరుపబడుతుంది.

భవిష్యత్తులో, సోవియట్ దేశంలో ఈ చిల్లర ధరలు ఏ విధంగా వుంటాయో దీనిపై రెండు అభిప్రాయాలుండటానికి అవకాశంలేదు. నిస్సందేహంగా అవి కానుకానుకా తగ్గుతూనే వుంటాయి వ్యవసాయ రంగంలో అభివృద్ధి కొంతకుంటుపడటం మూలంగా ఇందులో కొంత ఆలస్యం జరగవచ్చు. కాని. వ్యవసాయ ఉత్పత్తిని త్వరితగతిని పెంచడంలోనే చాలా చర్యలు తీసుకొనబడుతున్నాయి. ఆహార పదార్థాల ఉత్పత్తికి ఒక గట్టి ప్రాతిపదిక ఏర్పడుతుంది అందుచేత వచ్చే పంచవర్ష ప్రణాళికలో (1966-70) వాడకం సరకుల ధరలు ఇంకా తగ్గుతాయి. దానిమూలంగా సోవియట్ ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి.

అలెగ్జాండర్ బిర్యన్

పంచాంగం

సోమవారం, డిసెంబర్ 20

స్వస్తిశ్రీ చాంద్రమాన విశ్వావసు నామసంవత్సర మార్గశిరకృష్ణ త్రయోదశి రాత్రి గం 11-56 నిముషములకు.తదుపరి చతుర్దశి విశాఖ ఉదయం గం 9-38 నిముషములకు తర్వాత అనురాధ ఏర్పడును మధ్యాహ్నం గం 1-38 నిముషములకు మండి గం 8-16 నిముషములకు

దినమంతయూ సర్వసాధారణముగా శుభము. ఉదయము కొత్త వ్యాపారములను ప్రారంభించుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, కిరాణాదారంగ సంబంధ విషయములకూ విలువైనవస్తువులకొనుగోలుకూ శుభము.

మధ్యాహ్న సాయంసమయములు స్పెక్యులేషన్‌కూ బహిరంగ సభలకూ బంధుమిత్రుల నుండి సహాయాపేక్షకు క్రిరాణాదారంగ సంబంధ విషయములకు, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ అనుకూలము.

వ్యాపారరంగం - బంగారము, నూనెగింజలూ స్టాపులు పేర్లు ధరహెచ్చును వెండి, ప్రతి జనవసారయభాతధక్షుగా శుండును.

మన ప్రణాళికలకు అమెరికా కాంగ్రెసు సభ్యుని ప్రశంస

న్యూఢిల్లీ, డిసెంబర్ 19

ఇండియా ఆర్థిక విధానం సమర్థమైనదనీ,పురోగామి దృక్పథంతో కూడినట్టిదనీ ఎనిమిది పది సంవత్సరాలలో ఈ దేశం ఆర్థిక రంగంలో మంచిపురోభివృద్ధి సాధిస్తుందని చెప్పవచ్చునని, అమెరికన్ కాంగ్రెసు(పార్లమెంటు) సభ్యుడు జార్జి కాహిలన్ ఇక్కడ అభిప్రాయం వెలిబుచ్చారు ఈయన వారం రోజులుగా ఈ దేశంలో పర్యటిస్తున్నారు.

"నేమ నెల్సిన ప్రతిచోట చురుకైన ఆర్థిక వాతావరణం ముదుకు పోవాలన్న ఆశాంక్ష స్పష్టంగా కనపించినవి" అన్నారాయన.

ఇండియా అగ్రశ్రేణి ఆర్థిక ప్రణాళిక కర్తలు కొందరితో మాట్లాడిన మీదట వీరు దేశ ఆర్థిక అవసరాలను వాస్తవిక దృష్టిలో అంచనా కట్టుకున్నారనీ, వివిధ అభివృద్ధి రంగాలకు సక్రమంగా ముందు వెనుకలు నిర్ణయించుకొని కృషిచేసి తమ లక్ష్యాలను సాధించాలన్న కృతనిశ్చయంతో ఉన్నారనీ తనకు నమ్మకంకల్గిందన్నారాయన

ఇండియా ప్రభుత్వం ఎరువులఉత్పత్తి పాడకానికి ఇస్తున్న ప్రాముఖ్యతఇందుకు ఉదాహరణగా ఆయన చూపెట్టారు. ట్రాంబే ఎరువుల కర్మాగారం చూసినప్పుడు తనకెంతో సంతోషం అయిందన్నారాయన.

ఇండియాకు ఎరువుల కొనుగోలు నిమిత్తం రూ కోట్ల డాలర్లు అప్పుమంజూరు చేయాలని ప్రసిడెంట్ జాన్సన్ చేసిన నిర్ణయం తెలివైనది రాజనీతిజ్ఞతతో కూడినది అని ప్రశంశిస్తూతాను ఆ నిర్ణయాన్ని పూర్తిగా బలపరుస్తున్నానన్నారి అమెరికన్ కాంగ్రెసు సభ్యుడు.

ఇండియా అభివృద్ధి గురించి అమెరికాకు గట్టి ఆసక్తి ఉన్నదనీ, ఇప్పటికీ ఇండియా శీఘ్రగతిని అభివృద్ధిని సాధిస్తున్నదనీ, ఈ వేగం తగ్గకుండా ఉండడానికి అమెరికా సహాయం కొనసాగుతుంటుందనీ ఆయన అన్నారు.

ఇండియా భవిష్యత్తు గురించి అమెరికాకు పూర్తి విశ్వాసం ఉన్నదన్నారు. "ఇండియా తన ప్రణాళికల ప్రకారం ఆర్థికాభివృద్ధి సాధించి తీరగలదన్న సంపూర్ణ విశ్వాసమే ఇండియాకు అమెరికా చేస్తున్న యావత్తు సహాయానికి ఆధారం" అన్నారాయన.

ఇండియాలో వివిధఅమెరికన్ సహాయ కార్యక్రమాలను గురించి చెబుతూ ఆయన కాన్పూరులోని టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ విషయం ప్రత్యేకంగా పేర్కొన్నారు. "పరస్పర సహకారానికిదొక ప్రబల నిదర్శనం" అన్నారాయన. "ఆసియా దేశాలన్నిటిలోకి ఇది అద్భుతంగా రూపొందిన విద్యాసంస్థ" అన్నారు ఇండియాలో వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధికృషికి ఈ సంస్థ తోడ్పడుతున్న తీరు తనకు గొప్ప సంతృప్తి కల్గించిందన్నారు

ఈయన 1958లో మొదట అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికైనారు. అప్పటినుంచి 1960, 1962, 1964లో ప్రతిసారీ ఎన్నికవుతున్నారు.

వీరికి భార్య, నలుగురు పిల్లలున్నారు. వారికుమార్తెలిద్దరిలో ఒకరు పెమీలజాయ్ కలకత్తాలో అమెరికన్ శాంతిదళం కార్యకర్తగా పనిచేస్తున్నది

గుంటూరులో అమరజీవి వర్ధంతి

గుంటూరు డిసెంబరు 19

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి ఈ నెల 15 వ తేది ఉదయం 9 గంటలకు పాత గుంటూరులో నిశివాలయములో జరిగింది. ఈ సందర్భములో ఏర్పాటైన సభకు శ్రీ గరె విరరాఘవగుప్త అధ్యక్షత వహించారు శ్రీ గుడివాడ పుల్లారావు, ఏకాశాశేశ్వరరావు త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్త పీలా రామకృష్ణ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగమయ జీవితము గూర్చి ప్రసంగించారు

పొట్టిశ్రీరాములు శిలావిగ్రహమును రాజధాని నగరంలో స్థాపించవలయునని శ్రీరాములు జయంతి వర్ధంతి సందర్భములలో దేశంలోగల అన్ని పాఠశాలలు మూసివేయవలెనని, శ్రీరాములు జీవితము ఆ మహనీయుని త్యాగములను పాఠ్యపుస్తకాలలో చేర్చవలెనని, శ్రీరాములు పేరుతోపాటు యితర జాతీయవాయకుల పేర్లను వీధులకు పెట్టవలసినదని మున్సిపాల్టీలకు అదేశించవలసినదని సభ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది

శ్రీరాములు సర్ విజయ సంస్మరణార్థం సభికులు మౌనప్రార్థన చేసారు. శ్రీ సీతారామకృష్ణ వందన సమర్పణతో సభముగిసింది

పేపరు మిల్లులో ప్రేలుడు సంఘటన

7 మందిమరణం, 11 మందికి గాయాలు

గెరోవా, స్విస్, డిసెంబర్ 19 (రాయిటర్)

నిన్నటి రోజున ఇక్కడికి సమీపంలో ఉన్న సిరియా టెలీటర్ వద్ద పేపర్ మిల్లులో సంప్రతిస్థించిన ప్రేలుడు సంఘటనలో 7 మంది మరణించారు. పద కొండుమంది కార్మికులు గాయపడ్డారు.

కాశ్మీర్ పైతప్పుడు వ్రాతలు ప్రచురించినట్టు టైమ్స్‌పత్రిక ఒప్పుకోలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 19

టైమ్స్ న్యూస్ అనే పత్రిక కాశ్మీర్ భారతదేశంలో విలీనం కావడానికి సంబంధించిచేసిన కొన్ని ప్రస్తావనలు ప్రపంచాన్ని తప్పుత్రోవ పట్టించేవిగా ఉన్నమాటవాస్తవమేనని ఒప్పుకొన్నది వాషింగ్టన్‌లో నీళ్లుకుచెందిన డా ఆర్. వి. కీళాంబికి సమాధానం పంపుతూ ఈ విషయం అంగీకరిస్తూ, ఇది పెద్ద పొరపాటు అనీఇందుకు తామువిచారిస్తున్నామనీ ఈ పత్రిక తెలియచేసింది

ఈ పత్రిక 1965 సెప్టెంబరు 17 వ తేదీ నాటి సంచికలో తమ సంస్థానంలోని ముస్లిమ్ ప్రజలు తిరుగుబాటు చేసిన సమయంలో హిందువైన కాశ్మీరు మహారాజు ఈ తిరుగుబాటును అణచి వెయ్యడానికి భారత దేశాన్ని సహాయాన్ని అర్థించాడనీ, ఈ సహాయం అందచేసినందుకు బదిగా కాశ్మీర్ భారతదేశంలో విలీనంఅయ్యిందనీ పేర్కొనబడింది. ఇది సబబు కాదనీ వాస్తవం గుర్తించవలసిందనీ కోరుతూ డాక్టరు కీళాంబి ఈ పత్రికకు ఒక లేఖ వ్రాసారు, ఆ లేఖకుసమాధానంఇస్తూ ఈ పత్రికతమాపణలుచెప్పుకొన్నది.డాక్టరు కీళాంబి తమ లేఖలో వాస్తవాలను గురించి వివరిస్తూ భారతదేశం విభజనకు సంబంధించిన ఒప్పందం ప్రకారం అప్పటి కాశ్మీర్ సంస్థానం మహారాజు ఇష్టానుసారంగా ఇటు భారతదేశంలోగానీ అటు పాకిస్తాన్‌లోగాని చేరడానికి అవకాశం ఉన్నదని ఆయన ఎటువంటి నిర్ణయం తీసుకోకముందే పొరుగు దుస్తులుధరించిన పాక్ సైనికులుపఠాన్ కొండ జాతిప్రజలు కాశ్మీర్‌పై దురాక్రమణ జరిపారనీ, దుండగులు కాశ్మీర్ రాజధానియైన శ్రీనగర్‌ను చుట్టుముట్టనున్న సమయంలో కాశ్మీర్ మహారాజు మతపరమైనదేమీలేని లౌకికరాజ్యమైన, ప్రజాస్వామిక దేశమైన భారతదేశంలో కాశ్మీర్ విలీనంకావాలని నిర్ణయించడం జరిగిందనీ వ్రాశారు. ఆయన తమ లేఖలో భారతదేశంలో కాశ్మీర్ విలీనం తిరుగులేనిదనీ, కాశ్మీర్‌పై పాకిస్తాన్ దురాక్రమణ జరిగిందనీ, కాశ్మీర్‌లో కొన్ని ప్రాంతాలు ఇప్పటికీ పాక్ అధీనంలో ఉన్నాయనీ స్వేచ్ఛాప్రియులైన ప్రపంచ ప్రజలు ఈ ప్రాంతాల నుంచి పాక్ దుండగులను తొలగిపోవలసిందిగా గట్టిగా హెచ్చరించవలసిఉన్నదనీ వ్రాశారు.

కాళహస్తి, కుప్పమ్ ప్రాంతాలకు ఉద్యోగుల భీమా పథకం విస్తరణ

న్యూఢిల్లీ డిసెంబర్ 19

ఉద్యోగుల ప్రయోజనార్థం భీమాపథకాన్ని 1965 డిసెంబరు 19 వ తేదీ నుంచి కాళహస్తి ప్రాంతానికీ డిసెంబరు 26 వ తేదీ నుంచి కుప్పమ్ ప్రాంతానికీ విస్తరింపచెయ్యడం జరుగుతుంది. ఈ పథకాన్ని ఈ నెల 12వ తేదీ నుంచి రాజస్థాన్‌లోని దుర్గాపూర్ ప్రాంతానికి విస్తరించేశారు. ఫలితంగా అదనంగా మరో 1225 మంది ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుంది ఈ పథకం క్రింద భీమా చేసిన ఉద్యోగులకు వారి కుటుంబాలకు వైద్యసౌకర్యం కలుగచేస్తారు. ఈఉద్యోగులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి వైద్యవసతులు కల్పిస్తాయి.

అస్సాం అసెంబ్లీలో ప్రతిపక్షసభ్యుల వాకౌట్

గౌహతి యూనివర్సిటి బిల్లుకు నిరసన

షిల్లాంగ్, డిసెంబర్ 19 పిటిఐ

అస్సాం రాష్ట్ర అసెంబ్లీలో నేడు గౌహతి యూనివర్సిటి (సవరణ)బిల్లు, 1965 చర్చకుతగ్గాగానే ప్రతిపక్షసభ్యులు వాకౌట్ జరిపారు.

ఈబిల్లు పరిశీలనలోనున్న స్థాయిలో ప్రతిపక్షసభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వనందువల్ల ఇందుకు నిరసన మూకుమ్మడిగా తాము వాకౌట్ జరుపుతున్నామని వారు సభనుంచి నిష్క్రమించడానికి ముందు స్వతంత్ర పక్షనాయకుడు శ్రీ దులాల్ చంద్ర బారువా ప్రకటించారు.

తరువాత, అసెంబ్లీ ఈబిల్లును ఆమోదించింది.

ఖమ్మం జిల్లాలో ప్రణాళికా పథకాలకు 78 శాతం వ్యయం

(ఆంధ్రభూమి విలేకరి)

ఖమ్మం, డిసెంబరు 19

ఖమ్మంజిల్లాలో తృతీయ పంచవర్ష ప్రణాళికా పథకాలు 1964-65లో సాధించిన అభివృద్ధిని వివరించే సమీక్షవల్ల ఈజిల్లాకు కేటాయించిన 198లక్షల రూపాయలలో, వ్యవసాయం, నీటివనరులు, ఇరిగేషన్ పథకాలు సమాజాభివృద్ధి విద్యుదీకరణ, రవాణా, సమాజసేవ మొదలైన కార్యక్రమాల క్రింద వ్యయమైనట్టు వెల్లడైనది. అంటే ఈ జిల్లాకు కేటాయించిన మొత్తంద్రవ్యంలో దాదాపు 78శాతం వ్యయమైంది.

ధర్మపురిలో హిందీ మహా విద్యాలయం ప్రారంభోత్సవం

ధర్మపురి, డిసెంబర్ 19

ఈ నెల 5వ తేదీన ఆధ్వర్యంలో ఇక్కడ హిందీ మహా విద్యాలయం ప్రారంభోత్సవం ప్రమాణ పత్ర వితరణోత్సవము జరిగినది.

మండలి సలహాదారు జగిత్యాల పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. రాజేశ్వరరావు అధ్యక్షత వహించిరి. దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్ర శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. సారంగపాణి ఈ సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ ఎం శ్యాంసుందరశాస్త్రి అతిథులను పరిచయం చేశారు, శ్రీ ఆర్ విశ్వనాథశాస్త్రి. మండల అధ్యక్షులు శ్రీ ఎం. రామచంద్రరావు మండలి కార్యక్రమం వివరించారు హిందీ పండితులు శ్రీ కె. నర్సయ్య శ్రీ సి. ఎచ్. భావనరావు హిందీ సాహిత్య రంగం గురించి వివరించారు శాలువతో విజయము పొందిన విద్యార్థులకు శ్రీ సారంగపాణి ప్రమాణ పత్ర వితరణ చేశారు పైశిష్ట్యతను తెలిపిరి. మహా విద్యాలయమునకు శ్రీ రాజేశ్వరరావు ప్రారంభోత్సవము చేసిరి.

నేపాల్ రాజదంపతులు విశాఖ నౌకానిర్మాణ కేంద్రం సందర్శన

విశాఖపట్నం, డిసెంబరు 19

నేపాల్ రాజు మహేంద్ర,రాణి రత్నాదేవి దక్షిణ భారతదేశ పర్యటనాన్ని ముగిస్తూ ఈ నెల 16వ తేదీ ఉదయం11-30 గంటలకు ప్రత్యేకవిమానంలో మద్రాస్‌నుండి ఇక్కడికి చేరారు. రాజదంపతులసందర్శనార్థం విమానాశ్రయానికివచ్చినప్రజలురాజదంపతులవిమానం విమానాశ్రయానికిచేరగానే హర్షధ్వానాలుచేశారు మంత్రి శ్రీ ఎస్.రామచంద్రారెడ్డి రాజదంపతులకు స్వాగతం చెప్పారు అధికారఅనధికారప్రముఖులను నేపాల్ రాజుకు పరిచయంచేశారు. అటుతరువాత నేపాల్ రాజదంపతులు హిందుస్థాన్ నౌకా నిర్మాణకేంద్రానికి వెళ్లారు ఈసంస్థ మేనేజింగు డైరెక్టరు శ్రీ హెచ్. కాట్ రాజదంపతులకు స్వాగతంచెప్పి నౌకా నిర్మాణ కేంద్రంలోని వివిధ శాఖలలో జరుగుతున్న కృషిని వారికి చూపి వివరించారు. నౌకా నిర్మాణకేంద్రాన్ని రాజదంపతులు సందర్శించిన సందర్భాన్ని పురస్కరించుకొని మేనేజింగు డైరెక్టర్ వారికి "జలవిహార్" అనుపేరిట నౌకను బహూకరించారు.

రాజదంపతులు రాత్రి సాయంత్రమే బయలుదేరి ప్రత్యేక విమానంలో తిరువనేశ్వర్ వెళ్లారు.

కాలిఫోర్నియాలో నేడే శాస్త్రజ్ఞులసభ ప్రారంభం

లాస్‌ఏంజలెస్, డిసెంబర్ 19

రేపటి నుంచీ బుధవారం దాకా కాలిఫోర్నియా యూనివర్సిటీలో జరిగే అమెరికన్ ఫిజికల్ సైన్స్ సొసైటీ సమావేశానికి హాజరయ్యే 1000 మంది పదార్థ విజ్ఞాన శాస్త్రజ్ఞులలో భారత ప్రతినిధులు కూడా తమ శాస్త్రపత్రాలు సమర్పిస్తారు

ఇండియా ప్రతినిధులు శ్రీ టి.ఆర్. అనంతరామన్ (బనారస్ హిందూ యూనివర్సిటీ) శ్రీ పి. ఎస్. బ్రహ్మానందర్. శ్రీ పి. అమ్మిరాజు (కాకా ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫండమెంటల్ రిసెర్చ్). శ్రీ ఎస్. కె సూద్ (పంజాబ్ యూనివర్సిటీ)

కంటికి కనపడని పరమాణు రేణువులు మొదలు బ్రహ్మాండమైన నక్షత్రాల వరకు అనేక అంశాలను గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు. అమెరికా తదితర దేశాల కాలూకు విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు ప్రభుత్వాలకు చెందిన శాస్త్రజ్ఞులు సుమారు 238 శాస్త్రవేత్తలను ఈ సమావేశంలో తడువుకొన్నారు.

బాలానగర్ మాధ్యమిక పాఠశాలలో స్వపరిపాలనా దినం

బాలానగర్, డిసెంబర్ 19

బాలానగర్ మాధ్యమిక పాఠశాలలో ఈనెల 15వ తేదీన "స్వపరిపాలనా దినం" జరిగింది. 11 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి అతిథుల ప్రశంసలను అందుకొన్నారు.

ఆనాటి సాయంకాలం శ్రీ బుచ్చయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసిన విద్యార్థి మాస్టర్ వి. శరణయ్య నివేదిక చదివారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ మల్లయ్య పరిపాలన ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు. చక్కగా తమ తమ పాత్రలను నిర్వహించిన మాస్టర్ హరికిషన్, మాస్టర్ నర్సిములు కుమారి భారతి వరుసగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ఇచ్చారు

ఆచార్య వినోబా అస్వస్థత

రాంచీ డిసెంబర్ 19 (పి.టి.ఐ)

ఆచార్య వినోబా భావే జంషెడ్‌పూర్‌కు సమీపంలోని చాండిల్ గ్రామంలో ఆకస్మాత్తుగా అస్వస్థులైనారు ఆయనను పరీక్షచేయడానికి రాంచీ జంషెడ్‌పూర్‌లనుండి డాక్టర్లు హుటాహుటిన బయలుదేరారు.

ఆచార్య భావేతో రేపు సమావేశం కానున్న ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చాండిల్‌కు వెళ్ళవచ్చునని, శ్రీ శాస్త్రి కార్యక్రమంలో స్వల్పంగా మార్పులుచేయడంకూడా అవసరం కావచ్చునని ఛోటానాగపూర్ డివిజన్ పోలీస్ కమిషనర్ శ్రీ వి. వి. శ్రీవాస్తవ చేడిక్కడ సత్తిశా విలేకరులకు చెప్పారు.

శ్రీ శ్రీవాస్తవ చేటతడయం జంషెడ్‌పూర్‌కు వెళ్ళారు.

పశ్చిమ గోదావరినుండి 8 వేలటన్నుల బియ్యం రవాణాకు ఏర్పాటు

తాడేపల్లిగూడెం, డిసెంబర్ 19 (ఎ. ఎస్. ఎస్)

విశాఖపట్టణం, హైదరాబాద్, రాయలసీమ జిల్లాలలో ఆహారపరిస్థితిని మెరుగుపరచడానికి పశ్చిమగోదావరి జిల్లానుండి ఖరీఫ్‌వరిట శాలూకు బియ్యం 8 వేల టన్నులు ఎగుమతిచేయడానికి కేటాయించబడింది

పశ్చిమ గోదావరి జిల్లాలో వర్షాభావంవల్ల నష్టానికి గురియైన ప్రాంతాలకు. డెల్టాప్రాంతంనుండి బియ్యం రవాణా చేయడానికి ఏర్పాటు చేయబడింది.

నాగార్జునసాగర్ ప్రజారోగ్య, వైద్యశాఖల సిబ్బంది సంఘం

నాగార్జునసాగర్, డిసెంబర్ 19

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రజారోగ్యవైద్యశాఖల సిబ్బంది సంఘ సర్వసభ్య సమావేశం ఇటీవల స్థానిక హైస్కూలులో జరిగింది. సమావేశానికి రాష్ట్ర ప్రజారోగ్య వైద్యశాఖల కార్యదర్శి శ్రీ కె. యం. ఖాన్ అధ్యక్షత వహించారు.

ప్రజారోగ్య వైద్యశాఖలలో పనిచేయు ఉద్యోగులపట్ల దయతో వ్యవహరించవలసిందని సమావేశం అధికారులను కోరుతూ ఒక తీర్మానం చేసింది. పారిశుధ్య సిబ్బందికి. కంగీ పనివారికి యూనిఫారములు మంజూరు చేయవలసిందనీ ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం మరో తీర్మానం చేసింది.

ఈ శాఖలలో పనిచేయు ఉద్యోగులకు ప్రమోషన్లు వెంటనే లభించేటట్టు చూడవలసిందని వీరికి గృహవసతి కల్పించవలసిందని సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సమావేశంలో సంఘ మాతన కార్యవర్గానికి జరిగిన ఎన్నికలలో ఈ క్రిందివారు సంఘ కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నికైనారు. అధ్యక్షుడు ఉపాధ్యక్షులు శ్రీయుతులు నారాయణరెడ్డి యం. సాంబశివరావు కార్యదర్శి శ్రీ యం. అనంతరెడ్డి కోశాధికారి శ్రీ ఆర్ రామకృష్ణారెడ్డి.

అక్కినేనికి డింది హైస్కూలులో సన్మానం

దేవరకొండ, డిసెంబర్ 19

ప్రముఖ సినీనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు ఈ నెల10వ తేదీన డింది ప్రాజెక్ట్ హైస్కూల్‌లో సన్మానం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు శ్రీ డి విశ్వనాథం స్వాగతవచనము పలుకుతూ అక్కినేని నటనాకౌశలమును ప్రశంసించారు. శ్రీ కె. లింగయ్య శ్రీ కె. మధుశేఖర్ రావు అక్కినేని కళాసేవనును కొనియాడారు. శ్రీ అక్కినేని తమ వృత్తి కర్తవ్యములను తెలియజేసి, విద్యార్థులు అంటే తనకెంతో అభిమానమని అన్నారు. శ్రీ నాగేశ్వరరావుకు వేసిన పూలమాలను వేలముచేయగా

నౌషేరా రంగంలో పాక్ సైనికుల అతిక్రమణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

కాశ్మీర్‌లో నౌషేరా రంగంలోని జాన్‌గార్ సమీపాన ఈనెల 18వ తేదీన యుద్ధవిరమణ రేఖని అతిక్రమించి వచ్చిన పాకిస్తాన్ సైనికులపై మన బలాలు కాల్పులు జరపగా పాక్ బలాలలో పదిమంది మరణించడం కానీ గాయపడడం కానీ జరిగింది.

కెరన్, టిత్వాల్ మొదలైన రంగాలలోకూడా ఈనెల 17వ తేదీ, 18వ తేదీలలో మన స్థావరాలపై పాకిస్తాన్ సైనికులు కాల్పులు జరిపినట్లు వార్తలు చేరాయి.

అఖ్నూర్‌పై ఈనెల 17వ తేదీన పాకిస్తాన్ విమానం ఒకటి విహరించింది.

రాజస్థాన్ సరిహద్దులో నూ. లాహోర్ రంగంలోనూ కూడా పాక్ సైనికులు కాల్పులు జరిపారు.

పాకిస్తాన్ సైనికులు పోరాట విరమణ ఉల్లంఘనలకు పాల్పడడంపై ఇండియా ఫిర్యాదు చేసింది.

ప్రభుత్వ వుత్తర్వులకు బద్ధులై యుండడానికి ఉషాఫర్క్స్ అంగీకారం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 19

ఇబ్బందుల నెదుర్కొంటున్న పరిశ్రమలకు సహాయం చేయడానికి ఏర్పడే మంత్రులతో కూడిన ఉన్నతాధికార సంఘంతో సంప్రదించడానికి హైదరాబాద్ ఉషాఫర్క్స్ యాజమాన్యం అంగీకరించింది. ఈ ఫ్యాక్టరీలో నిరుపయోగంగా పడిఉన్న యంత్రాలను ఉపయోగించుకోవడానికి ఈఉపసంఘంతో సంప్రదింపులు జరపాలని కార్మికసంఘం అధ్యక్షుడు శ్రీ కె. యల్ మహేంద్ర సూచించారు.

డిప్యూటీ లేబర్ కమిషనర్ శ్రీ శివశంకరరెడ్డి ఏర్పాటుచేసిన ఒకసంయుక్త సమావేశంలో ఈ నిర్ణయం జరిగింది.

ఈ యంత్రాలను ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం ఏ ఆదేశాలు ఇచ్చినా పాటిస్తామని యాజమాన్యం అంగీకరించింది.

కాస్త గా ఉద్యోగాలిచ్చేటప్పుడు ఇటీవలనే ఉద్యోగాలనుంచి తొలగించిన అప్రెంటిస్‌లకు ప్రథమ స్థానం ఇస్తామని కూడా యాజమాన్యం అంగీకరించిందని శ్రీ మహేంద్ర తెలియజేశారు.

త్వరలో మరో మీటర్‌పై కూడా నగర రేడియో స్టేషన్ ప్రసారాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 19

ప్రస్తుతం వెలకొల్పుతున్న ట్రాన్స్‌మిటర్ ద్వారా ప్రసారాలు ప్రారంభం కాగానే ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర కార్యక్రమాలను మరో మీటర్‌పై కూడా శ్రోతలు వినవచ్చు.

రాష్ట్ర శ్రోతల సంఘానికి ఆకాశవాణి కేంద్ర డైరెక్టర్ పైవిషయం తెలిపారు. హైదరాబాద్ కేంద్రం నుండి కార్యక్రమాలు ప్రసారమయే సమయంలోనే కడప, విశాఖపట్టణం కేంద్రాలు కూడా ప్రసారం చేసే అవకాశం లభిస్తుందని కూడా ఆయన తెలిపారు.

దానివల్ల తెలుగు, కన్నడ సంగీత కార్యక్రమాల సంఖ్య అధికమవుతుందని శ్రోతల సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ టి. యస్. మూర్తి చెప్పారు.

50 కిలో వాట్ల శక్తిగల కొత్త ట్రాన్స్ మిటర్‌ను వెలకొల్పిన అనంతరం కూడా ప్రస్తుతం వివిధభారతి కార్యక్రమాలను ప్రసారం చేస్తున్న ట్రాన్స్ మిటర్‌ను ఇక్కడి నుండి తీసివేయరాదని కేంద్ర మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి ఈ సంఘం వారు విజ్ఞప్తి చేసారు.

వర్ధమాన దేశాల పారిశ్రామికాభివృద్ధికి సమితి ప్రత్యేక సంస్థ

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 19 (ఎ.యస్.పి)

వర్ధమానదేశాల పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడే నిమిత్తం, ఐక్యరాజ్యసమితి ఒక నూతన సంస్థను వెలకొల్పుతుందని నిన్నటిరోజున ఇక్కడ ప్రకటించారు.

ముప్పై ఆరు దేశాల ప్రతినిధులు సభ్యులుగాగల ఒక సంఘం మానవ సంస్థ నిబంధనావళిని రూపొందిస్తుంది, సభ్యత్వం గల దేశాలు ఇచ్చేవిరాళాలతోను సమితి వార్షిక బడ్జెటులో కేటాయించే ద్రవ్యంతోను ఈ సంస్థ నిర్వహించబడుతుంది.

వర్ధమాన దేశాలలో పరిశ్రమలు స్థాపించడానికి సమితిచేసే కృషినిపటిష్టం శీఘ్రతరం చేయడానికి తోడ్పడడమే ఈ సంస్థ ప్రధానోద్దేశం.

పాక్ దురాక్రమణ ప్రతిఘటనకు జమియత్ ఉలమా దృఢ దీక్ష

న్యూఢిల్లీ డిసెంబర్ 19 (పి.టి.ఐ) (యు.ఎన్.ఐ.)

భారత పాకిస్తాన్ల మధ్య సంబంధాలు మెరుగు పరచడానికి జరుగుతున్న ప్రయత్నాలపట్ల అఖిల భారత జమియత్ ఉలేమా నేడిక్కడ హర్షం ప్రకటించింది. అయితే భారత వాయకులు గౌరవ ప్రదమైన ఒప్పందానికి మాత్రమే అంగీకరించాలని ఈ కౌన్సిల్ కోరుతూ చెప్పింది.

ఈ కౌన్సిల్ సమావేశానికి మౌలానా ఫఖ్రుద్దీన్ అధ్యక్షత వహించారు. ఈ ప్రయత్నాలు సఫలం కావాలని కోరుతూ, ఇందుకోసం కృషి చేస్తున్న ప్రపంచ వాయకులకు ఈ సమావేశం ధన్యవాదాలు తెలియజేసింది.

కాశ్మీర్ భారత దేశంలో అంతర్భాగమనీ దానిపై బయటివారు ఎవ్వరు దాడి చేసినా దాని ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కలిగించుకొన్నా, ఆ చర్యలను ప్రతిఘటించడానికి కాశ్మీర్‌ను రక్షించడానికి పోరాడడం అఖిల భారత జమియత్ ఉలేమా ధర్మబద్ధమైన కర్తవ్యంగా భావిస్తుందని ఈ కౌన్సిల్ తీర్మానించింది.

ఈ కౌన్సిల్ మరొక తీర్మానంలో కాశ్మీర్‌లో ముస్లిం ప్రజల అసాధారణ దేశభక్తిని ప్రశంసించింది. పాకిస్తాన్ మతం పేటచేసిన విజ్ఞప్తిని వీరు ఆమోదించలేదని. సంకట పరిస్థితుల్లో వీరు నిర్వహించినపాత్ర భారత దేశచరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని ఈతీర్మానం పేర్కొన్నది.

కాశ్మీర్‌లో దుడగులు దొంగచాటున ప్రవేశించడాన్ని, పాకిస్తాన్ దాడి చేయడాన్ని ఈ కౌన్సిల్ తీవ్రంగా ఖండించింది.

కాశ్మీరు భారతదేశాంతర్భాగమనే జమియత్ ఉలేమా మొదటి నుంచి విశ్వసిస్తోంది. భారతదేశంలోని ఆరుకోట్ల ముస్లింల సంక్షేమానికి ఇది అవసరం. కాశ్మీర్ రక్షణకై భారతదేశం తీసుకొంటున్న అన్ని చర్యలనూ మొదటి నుంచీ జమియత్ సమర్థిస్తూనే ఉంది. అని కూడా ఈ కౌన్సిల్ వివరించింది.

"దేశ స్వాతంత్ర్యం, దేశ సమగ్రతకు భంగం కలిగించే ఏ చర్యను జమియత్ ఉలేమా సహించజాలదు".

దేశ రక్షణకోసం పాకిస్తాన్‌తో జరిగిన పోరాటంలో అపూర్వమైన దూరదృష్టి, ధైర్యం, కృతనిశ్చయం ప్రదర్శించిన ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని ఆయన సహచరులనూ యీ కౌన్సిల్ అభినందించింది.

తమ ప్రాణాలను సైతం బలిఇచ్చి దేశాన్ని రక్షించిన ముస్లిం, ముస్లిమేతర జవానుల ధైర్య సాహసాలను కూడా ఈ కౌన్సిల్ ప్రశంసించింది.

సాధ్యమైనంతవరకూ అన్ని విధాలా ప్రభుత్వానికి సహకరించి సమైక్యత, సమ భావన ప్రదర్శించి దేశరక్షణ కృషిలో పాలుపంచుకొన్న ప్రజానీకాన్ని కూడా ఈ కౌన్సిల్ ప్రశంసించింది.

రక్షణనిధికిగాను జనరల్ పోస్టాఫీస్, సబ్ ఆఫీసుల సిబ్బందివద్ద చేకరించిన రు.240 రూపాయల మొత్తానికి ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డికి ఆంధ్రాసర్కిల్ పోస్ట్‌మాస్టర్ జనరల్ శ్రీ ఎ. స్వామినాథన్ చెక్కు సమర్పిస్తున్నప్పటి దృశ్యం

ఇతోధిక రుణ సౌకర్యాల కల్పనకు రాష్ట్ర చేనేత కాంగ్రెస్ విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 19

ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్ కార్యవర్గ అత్యవసర సమావేశం ఈనెల 13వ తేదీన శ్రీ గుంటక సర్వయ్య పంతులు అధ్యక్షతను జరిగింది. సమావేశంలో ఈ క్రింది తీర్మానాలను ఆమోదించారు.

ప్రస్తుతం దేశంలో కాటక పరిస్థితులు ఏర్పడిన కారణంగా గ్రామాల్లోని వివిధ యోగదార్ల కొనుగోలు శక్తి తగ్గుతున్నది. ఈ ప్రభావము చేనేత వస్త్రముల మార్కెట్‌పై కూడా పడి చేనేత వస్త్రముల విక్రయం తగ్గుచున్నందున స్థానాలలో వస్త్రముల స్టాకులు పెరుగుచున్నవి. తయారైన వస్త్రములు నిల్వ వుంటుందని ఆర్థిక స్థోమత తగ్గి సభ్యులకు పని కల్పించడం కష్టసాధ్య మౌతున్నది. ఈ పరిస్థితుల్లో సంఘాలకు ప్రత్యేక రుణాలు లభించనిచో సంఘాలు ఆర్థికంగా బలహీనపడి నేలాది పారిశ్రామికులు నిరుద్యోగానికి గురికాగల ప్రమాదమున్నది. కావున ప్రభుత్వము వారు సంఘాలలో వున్న వస్త్రములనుకాకట్టుపెట్టుకొని అమేరకు డబ్బు అప్పుగా యిచ్చే సౌకర్యము కలిగించి సంఘాలకు తోడ్పడాలని ఈ కమిటీ ప్రభుత్వమును కోరుచున్నది.

దేశంలోని అనేక రాష్ట్రాలలో వలె మన రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో తీవ్ర రూపం దాల్చిన అనావృష్టి పరిస్థితుల కారణంగా పెద్దపెద్ద పట్టణాలలో ప్రభుత్వం రేషనింగు అమలు పరచడానికి ప్రయత్నాలు జరుగుచున్నాయి. గ్రామ సీమలలోకూడా ప్రజలకు ముఖ్యంగా వ్యవసాయదేతరులకు శ్రమ జీవులకు న్యాయమైన ధరలకు ధాన్యము లభించడములేదు. యీ పరిస్థితి విషమించే సూచనలుఅధికంగాకనబడుచున్నవి చేనేత పారిశ్రామికులు చాలా ఇబ్బందులను, ఎదుర్కొనుట జరుగుచున్నది. కావున చేనేత పారిశ్రామికులకు చేనేత సహకార సంఘాల ద్వారాలేదా వేరే ఉచిత మైన మార్గంలోకనీస అవసరాలకు సరిపోయే ధాన్యం సరసమైన ధరలకు సకాలంలో, అందునట్లు ప్రభుత్వం శ్రద్ధ వహించాలని కోరుతూ తీర్మానించడమైనది.

ప్రభుత్వం కొత్తగా పవర్ లూమ్స్ ప్రవేశ పెట్టే విషయంలో తగిన నిర్ణయము తీసుకోకుండానే, చట్టబద్ధంగా లైసెన్సు లేకుండానే, పవర్ లూమ్స్ పెట్టుటకు ఉన్నత స్థాయి అధికారులు ప్రోత్సాహము కలిగిస్తున్నారు. పై వైఖరి ఎంతో శోచనీయమైనది. పవర్ లూమ్స్ అమలులో పెట్టుటకు అనుకూలంగా అభిప్రాయపడుచున్నదో ఆ విధంగా తక్షణమే స్పష్టమైన నిర్ణయం తీసుకొని ఆ విధంగా అమలులో పెట్టలేదు పవర్ లూమ్స్‌ను అఖిల భారత చేనేత సహకార సమ్మేళనలో వీళాభిప్రాయంగా చేసిన నిధారణ ప్రకారంగా అట్టి పవర్ లూమ్స్‌ను కేవలం చేనేత సహకార సంఘాలకు మాత్రమే కేటాయించాలని హాటిసి పనిలో పెట్టుటకు సంకల్పించిన ఆర్థిక సహాయం కూడ దానితో పాటు ఆయా సంఘాలకు యివ్వవలెనని కోరుతూ తీర్మానించడమైనది.

రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర కేంద్ర చేనేత సహకార సంఘానికి తెలంగాణా కేంద్ర చేనేత సహకార సంఘానికి తాత్కాలిక అప్పులను యిచ్చుటకు నిర్ణయం జరిగినది, ఆ కేటాయింపు ప్రకారం అట్టి అప్పు ఆంధ్ర సంఘమునకు మాత్రమే ఇచ్చి హైదరాబాదు కేంద్ర సంఘానికి రు. 10 లక్షల రుణం యివ్వరాదు యివ్వలేదు. తెలంగాణ సంఘానికి రిజర్వు బ్యాంకు నుంచి రెండు లక్షల రుణం వారికి రాష్ట్ర ప్రభుత్వమువారు పూచీ యిచ్చి నిధాన్యపరచే యున్నారు.

పరిశ్రమలకువిద్యుచ్ఛక్తి సరఫరాకు షరతులు

హైదరాబాద్, డిసెంబర్ 19 (ఎ.ఎన్.ఎస్.)

విద్యుచ్ఛక్తి సరఫరాపై కుదుర్చుకోవలసిన ఒప్పందంలో విద్యుచ్ఛక్తి బోర్డు పెట్టిన షరతులపట్ల పారిశ్రామిక వేత్తలు ఆందోళన ప్రకటించారు.

ఫ్యాక్టరీకి విద్యుచ్ఛక్తి సరఫరా హెచ్చించాలన్నా తగ్గించాలన్నా సంవత్సరం న్నర ముందుగా తెలపాలని ఈ ఒప్పందంలో షరతు ఉన్నది. విద్యుచ్ఛక్తి సరఫరా తగ్గించడానికి మూడు నెలలు ముందుగా అభ్యర్థించడానికీ, హెచ్చించడానికి సంవత్సరం ముందుగా అభ్యర్థించడానికీ అవకాశం కల్పించాలని పారిశ్రామిక వేత్తలు కోరుతున్నట్టు కనిపిస్తున్నది.

విద్యుచ్ఛక్తి సరఫరాకు సంబంధించిన షరతులను బోర్డు తనంతట తానే మార్చే అవకాశం కల్పించే అంశంపట్ల కూడా పారిశ్రామికవేత్తలు వ్యతిరేకత ప్రకటించారు.

పారిశ్రామికవేత్తలు తమ ఇబ్బందులను విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షునికి తెలిపారని, త్వరలోనే పరిశ్రమల ప్రతినిధులతో ఆయన చర్చలు జరపగలరనీ తెలుస్తున్నది.

గెరిల్లా పోరాటంలోకి పాక్ సైనికులకు చైనాలో శిక్షణ

న్యూఢిల్లీ డిసెంబర్ 19 (యు.ఎన్.ఐ)

వందమంది పాకిస్తానీ సైనికాధికారులు, కొంతమంది సైనికులు గెరిల్లా యుద్ధరీతిలో చైనాలో శిక్షణ పొందుతున్నట్టు తూర్పు యూరప్ దౌత్యవర్గాల ద్వారా తెలియవచ్చింది.

విదేశాలలోకి అక్రమంగా చొచ్చుకుపోవడంలో ప్రత్యేకంగా వీరు శిక్షణ పొందుతున్నట్టు తెలుస్తున్నది. పోరాట విరమణానంతరం కొంత మంది పాకిస్తాని సైనికులు చైనా వెళ్ళారు.

పాకిస్తాన్ ఆహ్వానంపై చైనా సైనికాధికారులు పాకిస్తాన్‌వచ్చి కాశ్మీర్‌లో గెరిల్లా పోరాటంజరిపే పద్ధతిపై సలహాలు ఇచ్చారు. మేజర్ జనరల్ తెకాఖాన్, చౌదరి ఇనాయతుల్లా మొదలైన పాక్ సైనికాధికారులు చైనాలోశిక్షణ పొందుతున్న వారిలో ఉన్నారని ఆ దౌత్యవర్గాల వారు చెప్పారు

వీరు ముందు హనోయ్ వెళ్ళి అక్కడి వియత్నామ్ గెరిల్లా పోరాటం గురించి తెలుసుకున్నారట

తూర్పు పాకిస్తాన్‌లో తుఫాన్ బీభత్సంవల్ల 3వేలమంది జాలర్లమృతి

కరాచీ డిసెంబర్ 19 (రాయిటర్)

గత బుధవారం నాడు తూర్పు పాకిస్తాన్ సముద్రతీరంలో గంటకు 100 మైళ్ళ వేగంతో సైక్లోన్ విహారం సృష్టించినందువల్ల తుఫానులో కనీసం మూడు వేల మంది జాలర్లు మరణించి ఉంటారని తెలియవచ్చింది. జాలర్ల సహకార సంఘ ప్రతినిధి ఒకరు ఈవిషయం చెప్పడంతో అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ పాకిస్తాన్ వార్తా సంస్థ తెలియజేసింది.

తెలుగు అయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, మరుపులకు
బి-టెక్స్ లాబొరేటరీస్

పరిశ్రమలు, రవాణా సాధనాలు
బాగా నడుచుటకు
ఎన్ బి సి బేరింగులు
ఏలవన
ఎన్ బి సి బేరింగులు
★ హెచ్చు తగ్గుల లేకుండా చేయబడ్డాయి
★ గట్టిగా పట్టుకొని వుండేటట్లు పరీక్షించి మరీ తయారుచేయబడ్డాయి
★ శ్రేష్ఠమైన కార్బన్ స్టీలుతో చేయబడ్డాయి
★ మంచి, దృఢమైన డిజైన్
తయారీదారులు:
నేషనల్ ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
(బేరింగ్ డివిజన్) కి తావు
పేర్పు అడ్రసులు:
సంకేతి: ఇండియా ఎన్బీఎంకో బేరింగ్,
బొంబాయి: 4/3, ఎన్వీఎస్.13-ఎ, పోర్టుబాక్స్ నెం. 2
బ్యాంకర్ల రిఫరెన్సులు:
న్యూ ఢిల్లీ: ఎ.337, డిఫెన్స్ కాలనీ.
అమృతసర్: అమర్‌నెట్, 56, మజీతా రోడ్.
కోయంబత్తూర్: 19-20, నెం 2 పెరియస్వామి రోడ్, ఆర్.ఎస్. పురం.
ఏ కంపెనీకి, ఏ రేటు కంపెనీకి—తారీయ రకపు పరిశ్రమలకు కొనండి.
మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు, గుజరాత్‌లకు ముఖ్య డీలర్లు
కళింగ కార్పొరేషన్, 28 అపోలోస్ట్రీట్, బొంబాయి-1

నగరంలో 59 మంది గౌరవ మేజిస్ట్రేట్ల నియామకం

హైదరాబాద్, డిసెంబరు 19 (ఎ. ఎన్. ఎస్)

నగరంలో అవరికి ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్లుగా 59 మందిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది

ఈనెల 4వ తేదీనుండి రెండు సంవత్సరాలపాటు వారు తమ పదవులలో ఉంటారు.

ప్రకటన

1956 కంపెనీల చట్టం, 25వ సెక్షన్ ప్రకారము ఇందు మూలముగా తెలియపరచున దేమనగా "శ్రీ శ్రీనివాస విలేజ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ పేరాలెడ్డిపల్లి" అను పేరుతో సంస్థల నిర్మాణమునకు లైసెన్సులు ఇవ్వవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకొనబడినవి.

పై సంస్థలను పరిమితమైన బాధ్యతతో "లిమిటెడ్" అనే మాటగానీ "ప్రైవేట్ లిమిటెడ్" అనే మాటగానీ పేరుకు చేర్చకుండా కంపెనీ రిజిస్టరు చేయబడును. కంపెనీ ముఖ్య లక్ష్యాలు దిగువ తెలుపబడినవి:

1. పరగు యేరియాలో ఖాదీ గ్రామీణ పరిశ్రమలు వగైరాల ప్రచారమునకు ప్రాధాన్యమిస్తూ ఆర్థిక జీవనాన్ని మెరుగుపరచడానికి సమాన అవకాశాలు కలుగజేసే ఉద్దేశముతో గ్రామీణ పరిశ్రమలు భారీయెత్తున అభివృద్ధిపరచి ప్రజలు విశేషముగా అట్టి కార్యకలాపాలలో పాల్గొనేందుకుతోడ్పడడముద్వారా సర్వోదయ సిద్ధాంతాన్ని ప్రచారము చేయుట.

2. ప్రతిపాదనగల కంపెనీ మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీ దిగువ తెలుపబడిన అడ్రసులో చూచుకొనవచ్చును.

3. ఇందుమూలముగా ఈ వ్యక్తిపరం కంపెనీ లేదా అసోసియేషన్‌కు గానీ, ఈ దరఖాస్తు విషయములో అభ్యంతరములను ఈ నోటీసు ప్రచురణ తేదీ మొదలు ముప్పైరోజులలోగా జాబుద్వారా హైదరాబాదు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు కంపెనీస్ డిపార్టుమెంటు. డిప్యూటీ సెక్రటరికి అడ్రసుకు తెలియపర్చవలెను

ఆర్. అంకయ్య
సెక్రటరీ
శ్రీ శ్రీనివాస విలేజ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్
పేరాలెడ్డిపల్లి, పోస్టు
ఆమూరు తాలూకా,
మహబూబ్‌నగర్ జిల్లా.

(ఇ.3547)

బర్మానుండి వచ్చిన వారికై రాష్ట్రానికి 8 లక్షల మంజూరు

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (యు. ఎన్. ఐ)

బర్మానుండి వచ్చిన మనదేశస్తులకు వ్యాపారం చేసుకొనడానికిగాను రుణాలు ఇచ్చే నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌కు ఎనిమిది లక్షల రూపాయలు కేంద్రం మంజూరు చేసింది. మద్రాస్ రాష్ట్రానికి 30 లక్షల రూపాయలు కేంద్రం మంజూరు చేసింది.

నగరంలో డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, డిసెంబరు 19

గత సోమవారం నాడు, (భారతీయ బౌద్ధమహాసభ రాష్ట్ర శాఖ ఆధ్వర్యాన) వారు లాలాగూడాలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 9వ వర్ధంతి జరిగింది. సభకు మల్కాజ్‌గిరి పర్వంచ్ శ్రీ మధుసూదనరెడ్డి అధ్యక్షత వహించారు. సభకు స్థానిక ప్రజలలో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన పెద్దమందీ హాజరైనారు. శ్రీయుతులు ఎస్. భారతి, రాతియ్యారావు, విఠల్ రావు కమ్లే ఎమ్.ఎల్.ఎ. డాక్టర్ అంబేద్కర్ సేవానిరతికి తోడ్పడ్డ అర్పిస్తూ ప్రసంగించారు.

డాక్టర్ అంబేద్కర్ జయంతి రోజును సెలవుదినంగా ప్రకటించవలసిందని, నగరంలో ఆయన శిలా విగ్రహాన్ని ప్రతిష్ఠించవలసిందని జయంతి సభ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేసింది. హైమ్నాళ్ళతరగతులకు డాక్టర్ అంబేద్కర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా నిర్ణయించవలసినదని అంబేద్కర్ వర్ధంతి సభ ఇక కు తీర్మానించి పంపించింది శ్రీ మధుసూదనరెడ్డి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత విశేషాలను దేశానికి చేసిన సేవను పేర్కొంటూ ఉపన్యసించారు.

గోషామహల్ సమీపాన నీటిసరఫరా లోపాల నివారణకు విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 19 (ఎ.ఎన్.ఎస్.)

గోషామహల్ స్టేడియం సమీపాన కల లక్ష్మీనారాయణ్ జాగ్, జోషి వాడలలో నీటి సరఫరా సరిగాలేదనీ, దానిని చక్కదిద్దడానికి అధికారులు చర్యలు గైకొనాలనీ కోరుతూ నగర మున్సిపల్ కార్పొరేషన్ సభ్యుడు శ్రీ వి. నాగమల్లప్ప నేడు ఒక ప్రకటన చేశారు.

నీటి సరఫరాకు ఉపయోగిస్తున్న గొట్టాలకు చిల్లులు పడడం ఈ పరిస్థితికి కారణమనీ, ఈ విషయాన్ని వాటర్ వర్క్సు శాఖ వారిదృష్టికి తీసుకువెళ్ళినప్పటికి ప్రయోజనం లేకపోయినదనీ ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇప్పటికైనా అధికారులు శ్రద్ధ తీసుకుని మరమ్మతులు చేయించగలరని ఆయన ఆశాభావం ప్రకటించారు.

రాష్ట్ర డెంటల్ కౌన్సిల్ ఎన్నికలు

హైదరాబాద్, డిసెంబర్ 19 (ఎ.యస్.ఎస్)

ఆంధ్రప్రదేశ్ దంతవైద్యుల కౌన్సిల్ రు ఉస్మానియా మెడికల్ కాలేజీలోని దంత చికిత్సశాఖకు చెందిన డాక్టర్ పి. గోపాలరెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. శ్రీరామమూర్తి, ఆదేశాలలోని డాక్టర్ పి. శ్రీరాములు ఎన్నికైనట్లు రాష్ట్ర గెజిట్‌లో ప్రకటించారు. ఈ ఎన్నికలను డాక్టర్ పి. ఆర్. మెట్రో నిర్వహించారు.



కొత్త టైరా
టివియస్ రిట్రేడా?
ఏమో యజమానికే తెలియాలి!
మీవంటి విరక్తజగత్ కారు యజమాన్లు టైర్లను రిట్రెడ్ చేయించుకొని వాటివల్ల పూర్తి ప్రయోజనం పొందగోరుతారు. అయితే, రిట్రెడ్ అని వ్యవహరించబడిన టైర్లు వాడటం మీకు ఇష్టమందరదు. టివియస్ రిట్రెడ్ టైర్లు కొత్తవిలాగే కనిపిస్తాయి; అవి రిట్రెడ్‌లని మీకు మాత్రమే తెలుసు.
టివియస్ ఇండియాలో రిట్రెడ్ చేసే సంస్థల్లో కల్లా పెద్దది.
సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (టివియస్ సంస్థ)
సింగపూరు - కోయంబత్తూరు - మద్రాసు - పుదుక్కోట్టై - విక్రంబాదాదు - తిరువళ్ళవరి.

న్యాయవాదులు సేవా భావం అలవరచుకోవాలి

మద్రాసు బార్ అసోసియేషన్ శతవార్షికోత్సవ సభలో సెతల్వాడ్ ఉద్బోధ

మద్రాసు డిసెంబర్ 19 యు.ఎన్.ఐ

దేశంలో న్యాయవాద వృత్తిలో ప్రమాణాలు దిగజారిపోతున్నవని శ్రీ ఎం. సి. సెతల్వాడ్ విచారం ప్రకటించారు.

తాము ప్రాథమికంగా ప్రజాసేవకులమనే భావాన్ని ప్రజలలో కల్పించడంలో న్యాయవాదులు కృతకృత్యులు కాలేదని ఆయన అన్నారు.

నిన్న సాయంత్రం ఇక్కడ హైకోర్టు భవనంలో జరిగిన మద్రాసు బార్ అసోసియేషన్ శతవార్షికోత్సవాలకు అధ్యక్షత వహించిన సందర్భంలో శ్రీ సెతల్వాడ్ పైవిధంగా చెప్పారు.

వెనకటికి మన దేశంలో పనిచేసిన బ్రిటిష్ న్యాయవాదులు న్యాయశాస్త్రాన్ని నిశితంగా అనుసరిస్తూ ఉన్నత సంప్రదాయాలను నెలకొల్పారని శ్రీ సెతల్వాడ్ జోహార్లు అర్పించారు.

న్యాయవాదులు, స్వీయ వ్యవహారాలలో ఉన్నత ప్రమాణాలను కాపాడుకోవడం అవసరమనీ, లేని పక్షంలో భవిష్యత్తుకు సంబంధించిన తమ బాధ్యతలకు భంగం వాటిల్లవచ్చునని అన్నారు. సేవాభావాన్ని తిరిగి అలవరచుకోవలసిన దిగా న్యాయవాదులను ఆయన కోరారు.

శతవార్షికోత్సవాలను మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి ప్రారంభించారు. సాంఘిక పునర్నిర్మాణకృషిలో న్యాయవాదులు నిర్వహించవలసిన పాత్ర చాలా ముఖ్యమైనదని శ్రీ చంద్రారెడ్డి చెప్పారు.

స్నేహానికి, శాంతికి మారుపేరు తాష్కెంట్

న్యూఢిల్లీ డిసెంబరు 19 (యు.ఎన్.ఐ.)

ప్రధానిశాస్త్రి ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ వచ్చే నెల 4వ తేదీన సమావేశం కానున్న తాష్కెంట్ నగరం ఉజ్బెకిస్తాన్ రిపబ్లిక్‌కు రాజధాని రష్యాలో దక్షిణభాగాలకు మధ్య ఆసియా రిపబ్లిక్‌లలో ఉజ్బెకిస్తాన్ కూడా ఒకటి.

ఈ నగరం చిర్చిక్ నదీ లోయ ప్రాంతంలో ఉన్నది. హేమావృతమైన పర్వతశ్రేణి కనులకు విందు కొల్పుతూ వుంటుంది. ఈ మంచు కరిగి పరులుగా ప్రవహించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తున్నది. అందుకే ఉజ్బెకిస్తాన్ ప్రాంతానికి వ్యవసాయానికి పెట్టినదే పేరు.

"తాష్కెంట్ ఒక కుసుమించిన రోజా పుష్పం. తాష్కెంట్ అంటే స్నేహం తాష్కెంట్ అంటే శాంతి" అని ఒక ఉజ్బెక్ వానుడి.

ఈనగరాన్ని సూర్యరశ్మి నగరం అని కూడా పిలుస్తారు. సంవత్సరపొడుగునా ఆకాశం నిర్మలంగా, మేఘరహితంగా స్పటికంవలె ప్రకాశిస్తూ ఉంటుంది.

విశాలమైన రాచబాటలు, రాచబాటలకు ఇరువైపులా చల్లనినీడనిచ్చేవృక్షాలు ఉన్నాయి. బాటలప్రక్కనే పాటకాలువలు ప్రవహిస్తూ ఉండడంవల్ల నగర మధ్యలో నడుస్తుఉన్నప్పుడు ఏదోఒక నదీతీరంపై సంచరిస్తున్నట్టు అనిపిస్తుంది.

తాష్కెంట్ నగరం జనాభా పదిలక్షలు.

నగరంలో 8 వందలకు పైచిలుకు ఫ్యాక్టరీలు ఉన్నాయి.

నగరంలో ఏప్రాంతంలో చూచినా పైలుఇంజన్లు తయారుచేసే ఫ్యాక్టరీలు త్రవ్వకం యంత్రాలు, వ్యవసాయ సంబంధమైన యంత్రాలు. కేబిల్లు తయారుచేసే ఫ్యాక్టరీలు, జవుళి మిల్లులు గోచరిస్తాయి.

శాస్త్రవిజ్ఞానం, ఇంజనీరింగ్, కళలకు సంబంధించిన అనేక కళాశాలలతో తాష్కెంట్ ఒక ఉన్నత విద్యాపీఠంగా అలరారుతున్నది.

తాష్కెంట్ విశ్వ విద్యాలయంలో విదేశీ విద్యార్థులకు కూడా శిక్షణ నిస్తున్నారు, అంతవరకు పెక్కుమంది భారతీయ విద్యార్థులు ఇక్కడ శిక్షణ పొందారు. ఇక్కడ పాఠశాలలో హిందీ, ఉర్దూ భాషలను కూడా బోధిస్తున్నారు.

ఇక్కడ ఉన్న ప్రాచ్య భాషల లిఖిత గ్రంథాల భాండాగారంలో ప్రాచ్య దేశాల జాతీయకవులు, కవులు, రచయితలు వ్రాసిన గ్రంథాలు వ్రాత ప్రతులు దాదాపు 50 వేల వరకు ఉన్నాయి. ఈ గ్రంథాలలో భారతీయ రచయితల గ్రంథాలు కూడా ఉన్నాయి.

సాయుధ సిబ్బందితో నాగావి విద్యార్థుల ఘర్షణ

అంపాల్, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

నాగావిద్యార్థులు కొందరు శుక్రవారం రాత్రి ఇంఫాల్-మోరియా రోడ్డులో ఆర్మీ యూనిట్ శిబిరంపై శతఘ్నులు, మరణహాకులతో దాడిచేసారు.

శిబిరంలోని సాయుధసిబ్బంది ఎదురు కాల్పులు జరిపారు. దాదాపు నాలుగు గంటలసేపు ఇరువర్గాల మధ్య కాల్పులు జరిగాయి.

ఆ మేరకట నాగా విద్యార్థులు సరిహద్దులలోని అడవులలోకి పారిపోయారు.

ఈకాల్పులలో సాయుధసిబ్బందిలో ఒకరు ఛైమేమీలేదు. కాని విద్యార్థుల పక్షాన నష్టపరిహారపష్టి సంభవించింది.

ఈనెల మొదటివారంలో రెండు పర్యాయాలు నాగా విద్యార్థులు ఇదే శిబిరంపై దాడి చేసారు.

బ్రిటన్‌తో సూడాన్ దౌత్యసంబంధాలు తెగతెంపులు

లండన్, డిసెంబర్ 81 (రాయిటర్)

రొడీషియాలోని తిరుగుబాటు ప్రభుత్వాన్ని గత బుధవారంలోగా అణచివేయని పక్షంలో బ్రిటన్‌తో దౌత్యసంబంధాలు తెగతెంపులు చేసుకోవలసినదిగా ఆఫ్రికా సమైక్యతా సంఘం చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకుని ఇంతవరకు ఎనిమిది ఆఫ్రికా రాజ్యాలు బ్రిటన్‌తో దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకున్నాయి.

ఘనా, టాంజానియా, గిని, మారిటానియా, ఐక్యఅరబ్ రిపబ్లిక్, మాలీ, కాంగో (బ్రజ్జీలిల్) ఇంతకు పూర్వమే యీ చర్య గైకొన్నాయి. ఘనా, టాంజానియా కామన్వెల్త్‌లో సభ్యులు.

సూడాన్ కూడా బ్రిటన్‌తో దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకున్నట్టు నేడు కార్తూంలో ప్రకటించారు.

సూడాన్ విదేశాంగ మంత్రి బ్రిటిష్ రాయబారికి తమ ప్రభుత్వ నిర్ణయం తెలియ చేశారు.

ఖమ్మంజిల్లాలో రిజర్వు అడవులనుండి పశుగ్రాస సేకరణ

(ఆంధ్రభూమి విలేకరి)

ఖమ్మం, డిసెంబర్ 19

వర్షాభావం దృష్ట్యా ఖమ్మంజిల్లాలో రిజర్వు అడవులనుండి, రైతులు పశుగ్రాసమును, ఎట్టి పర్మిట్లు అవసరం లేకుండా అమ్మకం నిమిత్తంగాక సొంత వినియోగం నిమిత్తం ఉచితంగా తీసుకొని వెళ్ళడానికి అనుమతించాలని జిల్లా అటవీశాఖాధికారులకు, తహశీల్దారులకు జిల్లాకలెక్టరు ఉత్తరువులు జారీచేశారు.

మన విమానాలు పాక్ గగనసీమను అతిక్రమిస్తున్నాయట

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, డిసెంబర్, 19 (రాయిటర్)

భారతవిమానాలు తూర్పుపాకిస్తాన్ గగనసీమనుఅతిక్రమించికవ్వింపుచర్యలు కొనసాగిస్తున్నదని పాకిస్తాన్ ఆరోపించినది

రావల్పిండిలో భారత హైకమిషనర్ అందజేసిన నిరసనలేఖ ప్రతిని పాకిస్తాన్ ప్రతినిధి సయ్యద్ అమ్జద్ అలీ భద్రతామండలికి పంపించారు.

భారత హైకమిషన్ సిబ్బందిపై పాకిస్తాన్ దౌర్జన్య చర్యలు జరిపినప్పటికి పాకిస్తాన్ హైకమిషన్ కార్యకలాపాలు నిర్విరోధంగా నిర్వహించుకోవడానికై ఇండియా పూచీపడినదని భారతప్రతినిధి జి. పార్థసారథి భద్రతామండలికి వ్రాసినలేఖలో తెలియచేశారు.

ప్రెసిడెంటు అయూబ్ కరాచి చేరిక

కరాచి, డిసెంబర్ 19 (రాయిటర్)

ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీ దేశాలలో పర్యటనను ముగించుకొని, నిన్న రాత్రి విమానంలో ఇక్కడికి చేరారు.

విదేశాంగ మంత్రి భుట్టో కూడా ఆయనతో ప్రయాణం చేశారు.

ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ తిరుగు ప్రయాణంలో నిన్నటి రోజున కొంత సేపు అంకారాలో గడిపారు.

సినిమా డైరీ

దిల్ పాదీ	-	జబ్ జబ్ ఫూల్ ఖిలే
దీ పక్	-	ఆడప్రబుకు
సాగర్	-	సతీసక్కుబాయి
ప్యారదైత	-	గుమ్‌నామ్
కమల్	-	శ్రీసింహాచలక్షేత్ర మహిమ
ప్యాలెసి	-	దోదిల్
లిబర్టీ	-	ఫ్రిల్ ఫూల్
రాయల్	-	హాకీకప్
బసంత్	-	వక్త
అజంతా	-	వక్త
నవరంగ్	-	గుమ్‌నామ్
జమరుద్	-	ఆర్జూ
అలంకార్	-	మేరేమహబూబ్
మినర్వా	-	ఆర్జూ
అంజలి	-	దోదిల్
లైట్ హౌస్	-	టూరిస్ బుల్బా
డ్రీమ్‌ల్యాండ్	-	జానీరూల్
పూజా	-	888 సాన్‌ఫ్రడస్
వటరాజ	-	హాకీకప్
ప్రభాత్	-	ది మ్యిరిస్ ఆఫ్ పారిస్
జియా	-	సిందీ బాద్ ఖిలీ జాజా, అలాదీన్
ఎంబసి	-	మేన్ ఇనేది మిడిల్
రాజేశ్వర్	-	శ్రీసింహాచల క్షేత్రమహిమ

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press 36 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal I.M.E.E. Editor: Gona Sastry.

టిబెట్‌లో ప్రాథమిక హక్కులు రద్దు చేయడం శోచనీయం

చైనా అణచివేత చర్యలను సమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 19 (పి టి ఐ)

టిబెట్ ప్రజలకు ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేకుండా హరించి వేయడం శోచనీయమని విమర్శిస్తూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నిన్న తీర్మానించింది.

ఈ తీర్మానానికి అనుకూలంగా ఇండియాతో సహా 43 దేశాలు వోటు చేసాయి, 26 దేశాలు వ్యతిరేకంగా వోటుచేయగా 22 దేశాలు అసలు వోటింగ్‌లో పాల్గొనలేదు.

టిబెట్‌లో మానవహక్కులను సైతం హరించివేసే పద్ధతికి స్వస్తిచెప్పాలని ఈ తీర్మానంలో చైనాకు విజ్ఞప్తి చేసారు.

టిబెట్ ప్రజల మత, సాంస్కృతిక జీవన విధానాన్ని నిర్మూలించడం అంతర్జాతీయ ఉద్రిక్తత నెలకొనడానికి వివిధ దేశాల ప్రజలమధ్య సంబంధాలు దెబ్బతినిపోవడానికి కారణభూతమవుతున్నది. ఈ తీర్మాన ఆశయాలువాస్తవ రూపం ధరించేట్టు కృషిచేయాలని అన్ని దేశాలకూ ఈ తీర్మానంద్వారా అసెంబ్లీ విజ్ఞప్తిచేసింది.

1959 సంవత్సరంలోనూ, 1961 లోనూ ఆమోదించిన తీర్మాన ఆశయాలను ఈ తీర్మాన ఉపోద్ఘాతంలో పొందుపరచారు.

లోగడ తీర్మానాలన్నిటి కంటె తక్కువ లేదాలో ఈ తీర్మానం నెగ్గింది ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన పదుదేశాలు టిబెట్ ప్రజలస్వయంనిర్ణయాధికారానికి సంబంధించిన అంశాలను తీసివేస్తేనే ఆతేడాతోనయినా ఈ తీర్మానం నెగ్గింది.

టిబెట్ ప్రజలకు స్వయంనిర్ణయాధికార హక్కు ఇవ్వాలని లోగడ తీర్మానాలలో జనరల్ అసెంబ్లీ కోరింది.

టిబెట్‌పై 1954లో ప్రవేశపెట్టిన తీర్మానానికి అనుకూలంగా 45 వోట్లు రాగా, వ్యతిరేకంగా 9 వోట్లు వచ్చాయి. అప్పుడు 26 దేశాలు వోటింగ్‌లో పాల్గొనలేదు. 1961లో టిబెట్‌పై ప్రతిపాదించిన తీర్మానానికి అనుకూలంగా 56 దేశాలు, వ్యతిరేకంగా 11 దేశాలు వోటు చేసాయి. పెక్కు ఆఫ్రికా దేశాలు వోటింగ్‌లో పాల్గొనకపోవడం కానీ, వ్యతిరేకంగా వోటు చేయడం కానీ జరిగింది.

టిబెట్‌కు స్వతంత్రాధికారాలు ఉన్నప్పటికీ ఆ ప్రాంతం చైనాలో అంతర్భాగమని ఈ తీర్మానాన్ని వ్యతిరేకించిన దేశాలు వాదించాయి. సమితిలో చైనాకు సభ్యత్వం లేనప్పటికీ ప్రచ్ఛన్న యుద్ధ చర్యలలో భాగంగా వేగంగా టిబెట్‌పై తీర్మానాన్ని ప్రవేశపెట్టారని ఆ దేశాలు ఆరోపించాయి.

ఈ తీర్మానంలో కూడా చైనా పేరు ప్రస్తావించలేదు.

రాయదుర్గంలో తీవ్రమైన తిండిగింజల కొరత

రాయదుర్గం, డిసెంబరు 18

రాయదుర్గం బెల్టు పరియాలోవున్న దానివల్ల బయటనుండి గింజలు రావడం లేదు. గవర్నమెంటు నిర్మించిన డిపోలో గింజల సప్లై తక్కువచేసిన విషయం ప్రజలలో అసంతృప్తి కలిగించినది. పూర్తిగా చారు ఇచ్చేగింజలు 2డివాలకు కూడా సరిపోవు త్వరగా డిపోలలో గింజలుసప్లైచేయాలి లేదా బెల్టుపరియా నుండి రాయదుర్గం తొలగించాలి లేని యడల ప్రజలు తిండిగింజలులేక మరింత తీవ్ర దురవస్థలకు లోనయేం ప్రమాదం ఉన్నది.

తాష్కెంట్ చర్చలలో ఆక్రమిత కాశ్మీర్ ప్రస్తావనకే అనుమతి

కేంద్ర హోంమంత్రి సందా అభిభాషణ

బొంబాయి, డిసెంబర్ 19 (పి. టి. ఐ)

ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ లమధ్య తాష్కెంట్‌లో జరుగనున్న సమావేశంలో కాశ్మీర్ గురించి పరిశీలించదగిన ఏకైక అంశం "ఆజాద్ కాశ్మీర్" విషయం మాత్రమేనని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న ఇక్కడ అన్నారు.

దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో శ్రీనందా ప్రసంగిస్తూ, కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమనీ, అందువల్ల తాష్కెంట్ సమావేశంలో కాశ్మీర్‌పై చర్చ జరపడానికి వీలులేదనీ, అయితే పాకిస్తాన్ ఆక్రమణక్రింద ఉన్న "ఆజాద్ కాశ్మీర్" గురించి పరిశీలన జరపవచ్చునని అన్నారు.

దేశంలో పారిశ్రామిక శాంతికి ఏమాత్రం భంగం వాటిల్లరాదని చెబుతూ, పారిశ్రామికరంగంలో అశాంతి సృష్టించరాదని కార్మికనాయకులను హెచ్చరించారు.

దక్షిణాఫ్రికాకు సమితి ఆదేశం

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 19

నైరుతి ఆఫ్రికాలోని సైనిక స్థావరాలన్నిటినీ వెంటనే తొలగించాలని దక్షిణాఫ్రికాను కోరుతూ సమితి జనరల్ అసెంబ్లీ శుక్రవారంనాడు తీర్మానం ఆమోదించింది.

నగర పౌరరక్షణ కమిటీ ఉపసంఘాలు, స్థానిక సంఘాల రద్దు

హైదరాబాద్, డిసెంబర్ 19 (ఎ. ఎస్. ఎస్.)

రాష్ట్ర స్థాయిలోని పౌరరక్షణకమిటీ ఆదేశాన్ని పురస్కరించుకొని నగరంలోని నాలుగు ఉపసంఘాలనూ, స్థానిక సంఘాలనూ కేంద్ర కమిటీ రద్దుచేసింది.

హోమ్ మంత్రి మీర్ అహ్మద్ అలీఖాన్ అధ్యక్షతన నేడు జరిగిన కేంద్ర కమిటి కార్యవర్గ సమావేశం పై విధంగా రద్దు చేసింది

రక్షణ కృషిని మరింత తీవ్రతరం చేయడానికి గైనవలసిన చర్యలను కూడా ఈ సమావేశంలో కార్యవర్గం పరిశీలించింది.

వచ్చే నెల ఒకటవ తేదీ నుండి రేషనింగ్ అమలు పరచడానికి సన్నాహక చర్యగా ఈనెల 26వ తేదీ నుండి ప్రారంభం కానున్న జనాభా వివరాల సేకరణపై ఎట్టిఫిర్యాదులు రాకుండా చూడడం అవసరమని ఆ కమిటి సూచించింది.

విద్యా ప్రమాణాల అభివృద్ధికి పరీక్షా విధానంలో మార్పులు

మైసూర్, డిసెంబరు 19 పిటిఐ

అన్ని సెకండరీ విద్యాబోర్డులు నిర్వహించే పరీక్షా విధానంలో ఒకేసారిగా ప్రధానమైన కనీస సంస్కరణా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాలని సెకండరీ విద్యాబోర్డుల అధ్యక్షులు, కార్యదర్శుల అఖిలభారత సప్తమ సమావేశంలో నిన్నటిరోజున ఇక్కడ తీర్మానించారు.

విద్యాప్రమాణాలు అభివృద్ధి చేయడానికి, విద్యార్థులు సాధించిన అభివృద్ధిని సక్రమంగా మదింపు చేయడానికి ప్రయోజనకరంగా ఒక కనీస కార్యక్రమాన్ని వెంటనే అమలు పరచాలనే ఆశాభావాన్ని ఈ సమావేశం వ్యక్తం చేసింది.

విశ్వవిద్యాలయ స్థాయిలోను ప్రాథమిక విద్యాస్థాయిలోను, జరిగే పరీక్షల సందర్భంలో సంస్కరణను ప్రవేశపెట్టడం మిక్కిలి అవసరమని ఈసమావేశంలో స్పష్టీకరించారు.

నిన్నటిరోజున ఇక్కడ సమాప్తమైన నాలుగురోజుల సమావేశంలో, దేశంలో 19 సెకండరీ బోర్డులలో, 17 బోర్డుల ప్రతినిధులు పాల్గొన్నారు.

సెకండరీ విద్యకు సంబంధించిన విస్తరణ కార్యక్రమాల డైరెక్టరు ఈసమావేశానికి అధ్యక్షత వహించారు.

అతిక్రమణదారుల ఏరివేత ముఖ్యం

విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ఉద్ఘాటన

చండీగఢ్, డిసెంబర్ 19 (పిటిఐ)

భారత సేనల ఉపసంహరణకు ఏ పథకాన్ని రూపొందించినా, జమ్మూ-కాశ్మీర్ నుండి పాకిస్తానీ అతిక్రమణదారుల ఏరివేతకు అందులో అవకాశం కల్పించి తీరాలని విదేశాంగమంత్రి స్వరణ్ సింగ్ నిన్నఇక్కడ అన్నారు.

దురాక్రమణ చర్యలకు మూలాధారమైన అతిక్రమణదారుల సమస్యను విస్మరించిన పక్షంలో శాంతి స్థాపన ఆశయం నెరవేరబోదనీ, అట్టి ప్రతిపాదనను ఇండియా సుతరామూ అంగీకరించదని విదేశాంగమంత్రి వక్కాణించారు.

శ్రీ స్వరణ్ సింగ్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, పోరాట విరమణ జరగాలని ఐక్యరాజ్యసమితి చేసినవిజ్ఞప్తిని ఇండియా మొదటినుండి గౌరవిస్తున్నదనీ, అయితే ప్రచ్ఛన్న మార్గాలలో పాకిస్తాన్ దురాక్రమణ చర్యలను ఒక కంట కనిపెట్టక తప్పదని చెప్పారు.

నేటి రాత్రికే ఉపవాసం

జ్ఞాపకంవుంచుకోండి!

ఆహారం వృథా ద్రవ్యమూ ఆదాచేయండి

చేనేత పనివారు సేవ

అభివృద్ధి చెందిన విధానాలు: చేనేత పనివారి సహకార కేంద్రాలలోని చేనేత పనివారు అభివృద్ధిగాంచిన చేనేత పద్ధతులను అవలంబించి బట్టల తయారీలో మేలిమిని పైవిద్యాన్ని వృద్ధిపరచి, ఇంకా ఎక్కువ పైకాన్ని సంపాదించుచున్నారు పంచవర్షాల తరలలో పరిశోధనలు చేసి చేనేత పనివారి సహకార కేంద్రాలు నేయుటలోను, రంగు వేయుటలోను నవీన విధానాలను కనుగొన్నాయి అవిగాక పెంపనే ఇవి మీకు ఉచితంగా లభిస్తాయి.

అఖిల భారత చేనేత బోర్డు

చేనేత మీకు దగ్గరలోనున్న

చేనేత పనివారల సేవా కేంద్రము

అఖిల భారత చేనేత బోర్డు 20, అలివర్ రోడ్. పైలావూర్, మద్రాసు-4 కర్ణాటక కాంచీపురంలో. స్థాయింది.

ఆకాశవాణి

మంగళవారం 21-12-1965

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ 6-30వందేమాతరం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రాంజలి (విజయవాడనుండి కేంద్రం) 7-30 గానమధుర 7-45 ఎస్. ఎ. మహమ్మద్ కర్ ఖయాల్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 సంకీర్తనం 8-30 విజయవాడవలె 9-00 ప్రసారసమాప్తి. 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05ప్రసార సమాప్తి.

మ 12-30 కార్మికులకార్యక్రమం 1-00 వనితావాణి (విజయవాడ నుండి కేంద్రం) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులోవార్తలు 2-00 సుగమసంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20ఎస్. ఎ. మహమ్మద్ కర్ ఖయాల్ 3-00 ప్రసార సమాప్తి.

సా 5-30 స్థానిక ప్రకటనలు 5-35 విజయవాడవలె6-00ఆంగ్లంలోవార్తలు ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశం 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 రేడియో వార్తావాహిని7-30 హైదరాబాద్ బి వలె 8-45 ఎస్. ఎ. మహమ్మద్ కర్ ఠుమ్రీ 9-00 ఆంగ్లములోవార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఆంగ్లములో వార్తలు 10-35 హైదరాబాద్ బి వలె 11-00 నేటి భావన. ప్రసార సమాప్తి. (సుగమం).

హైదరాబాద్-బి

కడప

266.6 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

ఉ 6-30 నుండి రా 9-30 వరకు

89.42 మీ (8855 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

ఉ 8-30 హైదరాబాదు ఎ వలె ప్రసార సమాప్తి.

50.12 మీ (4990 కిలోసై)

సా 6-00 హైదరాబాదు ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

11-45 హైదరాబాద్ ఎ వలె 12-05 ప్రసార సమాప్తి.

మ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 వాద్యగోష్ఠి నిలయవిద్యాంసుడు 2-30 హైదరాబాద్ ఎ వలె 3-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా 5-30 హైదరాబాదు ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 7-30 సంగీతోత్సవం (మద్రాసునుండి కేంద్రం) 8-55 హైదరాబాద్ ఎ వలె9-30సంగీతోత్సవం(మద్రాసు నుండి కేంద్రం) 11-00 నేటిభావన జనగణమన. ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ 6-30 వందేమాతరం. శుభోదయం, 6-40 ఆంగ్లములో వార్తలు 6-46 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రాంజలి 7-30 సంగీత శిక్షణ 7-45 క్లారినెట్; నిలయ విద్వాంసుడు 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 చిత్తూరు సుబ్రహ్మణ్యం వేళ్ళ 9-00 ప్రసారసమాప్తి.

మ 11-45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదునుండి కేంద్రం) 12-05 గానమధుర 12-15 వార్తలు - వ్యాఖ్యలు 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి కేంద్రం) 1-00 వనితావాణి 1-30ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులోవార్తలు 2-00 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి.

సా 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయవార్తలు 6-25 ప్రస్తుతాంశం 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి (హైదరాబాద్ నుండి కేంద్రం) 7-00 తెలుగులో వార్తలు 7-15 రేడియో వార్తా వాహిని (హైదరాబాద్ నుండి కేంద్రం) 7-30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి కేంద్రం) 8-45 విరామ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-25 విరామ సంగీతం 9-30 సంగీతోత్సవం మద్రాస్ నుండి కేంద్రం) 11-55 ఆంగ్లంలో వార్తలు 12-00 వాతావరణ సూచన. జనగణమన, ప్రసార సమాప్తి.